నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం 24 నవంబర్ 2024 : పేజీలు 8

## నామినేటెడ్ పోస్ట్‌ల కోసం
# పోటా పోటీ..

- బద్వేల్ కూటమినేతలు పైరవీలు..
- మార్కెట్ కమిటీ, నీటి సంఘాలకు డిమాండ్
- మాకే కావాలని పట్టుబడుతున్న నాయకులు



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో వైసీపీ పార్టీ సొంతమైనప్పటికీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం వల్ల బద్వేల్ నియోజకవర్గం లోని నామినేటెడ్ పోస్టుల కోసం నియోజకవర్గంలోని కూటమి పార్టీల నేతలు పోటీ పడు తున్నారు. జిల్లాస్థాయి పదవులకు తమ పేరును పరిశీలించి అధిష్టానానికి పంపాలని పట్టుబడు తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి నమ్ముకొని గత ప్రభుత్వంలో ఇబ్బం దుల గురై ఇబ్బంది పడిన కార్యకర్తలు పదవులు కోసం పట్టుబడుతుంటే మరో పక్క కూటమి భాగస్వామ్యంలో కింద బద్వేల్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా ప్రకటిం చకడంతో ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలుపు కోసం, పార్టీ కోసం కృషి చేసిన నాయకులు ఆశావాహులు దీనికి తోడు బిజెపి, జనసేన నాయకులు నామినేటడ్ పోస్టులు కట్టబెట్టాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీంతో బద్వేల్ నియోజకవర్గంలో నామినేటెడపోస్టులు హాట్ టాపిక్‌గా మారింది.. ప్రస్తుతం నీటి సంఘం ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల కావడంతో ఆయా మండ లాల పరిధిలోని నీటి సంఘం అధ్యక్షులు నామినేటెడ్ పోస్టులు తెలుగుదేశం పార్టీసీనియర్ కార్యకర్తలు, జనసైనికులు, బిజెపికి చెందిన నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి వద్ద పైరవీలు చేస్తున్నారు. సిఫార్సు లేఖల కోసం పట్టుబడుతున్నారు. అవసరమైతే అమరావతికి వెళ్లి పార్టీ పెద్దలతో చెప్పించుకునే పనిలో పడ్డారు. వ్యవసాయ ఆధారిత మైన బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్, నీటి సంఘం కమిటీ చైర్మన్ పదవులను ఎక్కువ మంది ఆశిస్తు ఉండడంతో టీడీపీ ఇన్‌చార్జికి తలనొప్పిగా మారింది. నామినేట్‌డు పోస్టులకు పెద్ద డిమాండ్ ఏర్పడడంతో దీంతో ఆయా పోస్టులు ఎవరికి ఇవ్వాలనే విషయమై నియోజకవర్గం ఇంచార్జ్ మల్ల గుల్లాలు పడుతున్నట్లు విశ్వనీయ సమాచారం. బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కేడర్ బలంగా ఉన్నప్పటికీ మరోపక్క జనసేన, బీజేపీ రెండు పార్టీల నాయకులు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. అదిష్టానం నామినేటెడ్ పదవులను ఎవరికి వరిస్తాయో వేచి చూడవలసింది.

సభ్యత్వ నమోదులో రాష్ట్ర చరిత్రను బద్దలు కొట్టిన ఘనత రాజంపేటదే ...8లో

## మహారాష్ట్ర ఎన్నికల్లో
# బిజెపి జోరు

### రాజంపేటలో హోరెత్తిన సంబరాలు...భారీ ర్యాలీ





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి జోరు చూపి ఘనవిజయం సాధించడంతో రాజం పేటలో కాషాయదళం సంబరాల హోరులో మునిగిపోయింది. రాజంపేట పార్లమెంట్ బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా రాజంపేట పాత బస్టాండ్ నుండి రాజంపేట పురవీధులలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వ హించి, బాణాసంచాలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి ఒకరికొకరు అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ మతతత్వపార్టీ అంటూ కాంగ్రెస్ కూటమి ఎన్ని కుట్రలు చేసినా మహారాష్ట్ర ప్రజలు నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలంగా విశ్వసిస్తున్నారని, నమ్ముతున్నారని, బలపరుస్తున్నారని మరోసారి ఈ ఎన్నికల ఫలితాలతో నిరూపితమైందనీ, మహారాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమికి ఊహకందని అద్భుత విజయాన్ని అందించారని ఆయన తెలిపారు. సాయి లోకేష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగోతు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో మన్నూరు లోని బీజేపీ పార్టీ ఆఫీసు నుండి ర్యాలీ గా వెళ్లి, పాత బస్టాండు కూడలిలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసెం బ్లీ కో కన్వీనర్ డా. అరిగె రాంప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య యాదవ్,సురేష్ రాజు, షబ్బీర్ అహ్మద్, పోతుగుంట నాగేశ్రావు, మస్తానయ్య, వెంకటరామరాజు, హిమగిరి యాదవ్, శివారెడ్డి, జయకుమార్ రెడ్డి, మురళి. రెడ్డయ్య, ప్రభావతి, తోట ధీరజ్, తోట రామయ్య రమణయ్య, హరిప్రసాద్ హాజరయ్యారు.

## ముళ్ళ పొదల మధ్య
# మత్స్య కార్యాలయం

పీలేరు మేజర్ న్యూస్ నియోజకవర్గ కేంద్రమైన పీలేరు పట్టణం కడప రోడ్డులో అయ్యప్ప న్యాయని చెరువుకు ఆనుకుని ఉన్న మత్స్య శాఖ కార్యాలయం ముళ్ల పొదల మధ్య చిక్కుకొని ఉంది. అసాంఘిక కార్యక్రమాలకుఅడ్డగా మారింది.పాదచారులకు ఇది ఒక చిన్న అడవిలో కనిపిస్తున్నది. చేప పిల్లల సరఫరా ప్యాకింగ్ నిమిత్తం ఈ భవనాన్ని నిర్మించారు. ఇందులో ఎలాంటి లావాదేవీలు జరగలేదు. సుమారు 40 సంవత్సరాలకు మునుప చేపల పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. చుట్టుపక్కల 50 కిలోమీటర్ల పరిధిలో ఉన్న చెరువుల ను ప్రాజెక్టులలోను చేప పిల్లల పెంపకం, తద్వారా బెస్త కులస్తులకు ఉపాధి నిమిత్తం చేప పిల్లల పెంపకం కోసం పెద్ద నీటి తొట్టెలను నిర్మించారు. ఇందులో జిల్లాలోని తూర్పు ప్రాంతం నుండి చేప గుడ్లను తెచ్చి పిల్లలుగా ఎదిగేలా చేస్తున్నారు. సహకార సంఘాల ద్వారా మత్స్యశాఖ చేప పిల్లలను పంపిణీ చేస్తున్నది. పది సంవత్సరాలుగా వర్షాలు సరిగా పడకపోవడం చెరువులు ప్రాజెక్టులు నిండకపోవ డం తో చేపల ఉత్పత్తి వాటి అమ్మకాలు పూర్తిగా తగ్గిపోయాయి. ప్రభుత్వ ప్రోత్సాహం కూడా కరువైంది. కేవలం ఒక ఇన్స్పెక్టర్ మాత్రమే వీటిని పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వమేమో నీటి సంఘాల ఎన్నికలను జరిపేందుకు సమాయత్తమవుతోంది. ఈ ప్రాంతంలో నల్ల సముద్రం చెరువు, సిద్ధలగండి, పించా, నిమ్మనపల్లి, గార్గేయ ప్రాజెక్టులు అడివిపల్లి రిజర్వాయర్, జరికోన, అగ్రహారం, అయ్యప్పనైని, చిన్న గొట్టిగళ్ళ చెరువులు ఎన్నో ఉన్నాయి వీటిలో రెండు నెలలకు సరిపడా నీరు లేకపోవడంతో చేపలు ఉత్పత్తి కేంద్రం నిరుపయోగంగా మారింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక కృష్ణానది నుండి కడప జిల్లా ద్వారా ఉన్న చెరువులు, ప్రాజెక్టులకు నీటి సరఫరాతో పాటు హంద్రీనీవా కాలవలను కూడా పూడికలు తీయించి నీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు చెరువుకుంటలలో ఉన్న వండ్రు మట్టిని తొలగిస్తే మరో నెల రోజులు పాటు నీరు ఉండే ఆస్కారం ఉంటుందని ఆయకట్టు రైతులు చెబుతున్నారు.



# రైతులు పంటల బీమాను మరువవద్దు

### పంటల బీమా రైతులకు ధీమా

ముద్దనూరు మేజర్ న్యూస్: రబీ సీజన్లో పంటలను సాగు చేసిన రైతులు ఆయా పంటలకు బీమాను ఎట్టి పరిస్థితుల్లోనూ మరువద్దని, పంటల బీమా రైతులకు ధీమా అని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలం లోని 23 రెవెన్యూ గ్రామాల కు సంబంధించి రబీలో సాగు చేసిన పంటలకు బీమా సౌకర్యం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబి లో సాగు చేసిన ఆయా పంటలకు ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన పథకం క్రింద పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం రైతు వాటా చెల్లించాలని రైతులను కోరారు. వివరాలకు తమను సంప్రదించి తెలుసుకోవచ్చు అన్నారు. శనగ పంట గ్రామ యూనిట్ క్రింద పరిగణిస్తారని, అలాగే వేరుశనగ, జొన్న,ప్రొద్దుతిరుగుడు,నువ్వు,వరి, మినుము,మొక్క జొన్న పంటలకు మండల యూనిట్ క్రింద పరిగణిస్తారని,ఉల్లి, పెసర, పంటలను జిల్లా యూనిట్ క్రింద పరిగణిస్తారన్నారు. ప్రతి రైతు బ్యాంకులో రుణాలు పొందినప్పుడు తప్పనిసరిగా పంటలకు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.పంటల బీమా రైతుకు ధీమా లాంటిది అన్నారు.ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు రైతులకు పంటల బీమా భరోసా ను కల్పిస్తుంది అని తెలిపారు. రైతులు దీనిని సద్వినియోగించుకోవాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి వివరించారు.

# విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతపై దృష్టి సారించాలి

### ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అహోబిలపురం మెయిన్ నందు సార్డ్స్ సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, గ్రామాలయ సంయుక్త ఆధ్వర్యంలో " డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా" ప్రాజెక్ట్‌లో భాగంగా విద్యార్థులకు హ్యాండ్ వాష్ మీద చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ప్రతీ రోజూ భోజనానికి ముందు, టాయిలెట్‌కి తర్వాత సబ్బుతో చేతులు కాళ్ళు శుభ్రం చేసుకోవాలి. చేతులు శుభ్ర పరచే ఏడు రకాల విధానాలు తెలియసేశారు. చిత్రలేఖనంలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సత్యసాయి బాబా జన్మదినోత్సవం

### నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



పులివెందుల మేజర్ న్యూస్ : భగవాన్ సత్యసాయి బాబా 99 వ జయంతి సందర్భంగా శ్రీ సత్య సాయిబాబా సేవాసమితి సహకారంతో స్నేహిత అమృత హస్తం సేవాదళ్ ఆధ్వర్యంలో పట్టణం లోని నిరుపేద లకు నిత్యావసర సరుకులు పాత మార్కెట్ లోని సత్యసాయిబాబా ఆలయం లో శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ సత్యసాయిబాబా సేవాసమితి బృందం మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చేతిరాతపై శిక్షణ



లింగాల, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం, వెలిదండ్ల నవంబర్ 23 వెలిదండ్ల మహాత్మ గాంధీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా విధానంలో ప్రతి విద్యార్థికి అందమైన చేతిరాత అవసరం కనుక విద్యార్థిని,విద్యార్థులకు చక్కని చేతిరాత కొరకు ఆలిండియా హ్యాండ్ రైటింగ్ ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ రైటింగ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ యం.మల్లేశ్వర్ రెడ్డి విద్యార్థులకు చక్కని చేతిరాతపై శిక్షణ ఇచ్చి చేతిరాతపై మెలుకువలను తెలియజేశారు. శిక్షణ అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలలో హ్యాండ్ రైటింగ్ మెరిట్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ జి. చిన్న హరికుమార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.లక్ష్మి దేవి మొదలగుఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.పాఠశాల కరెస్పాండెంట్ చిన్న హరి కుమార్ సార్ల చేతుల మీదుగా విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు.

# రూ. 7లక్షలతో సి.సి రోడ్డు నిర్మాణం



పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి గ్రామ పంచాయతీ వెయ్యినూతుల కోన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము నందు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ పుత్త నరసింహారెడ్డిగారు మరియు కమలాపురం శాసనసభ్యులు శ్రీకృష్ణ చైతన్య రెడ్డి గారి ఆధ్వర్యంలో ఉపాధి హామీ నిధులనుండి ఏడు లక్షల రూపాయలు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం అయినది ఈ రోడ్డు నిర్మాణము చెర్లోపల్లి సర్పంచ్ సంగటి గంగిరెడ్డి ప్రారంభించడం అయినది కోటగాళ్ల గంగిరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వీరపు లక్ష్మీపతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాసులు లక్ష్మీ రెడ్డిబత్తిని నాగమల్లారెడ్డి అభిమానులు భక్తులు అందరూ పాల్గొనడం అయినది.


# మహారాష్ట్రలో బీజేపీ హ్యాట్రిక్ విజయంతో సంబరాలు చేసుకున్న బీజేపీ నేతలు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ మహారాష్ట్రలో వరుసగా మూడోసారి భారీ విజయం సాధించడం పై హర్షం వ్యక్తం చేస్తూ చెన్నూరు మండలంలోని కొత్తరోడ్డు వద్ద మండల బీజేపీ నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కొత్తరోడ్డు వద్ద బాణాసంచా పేల్చి,స్వీట్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాడి భాస్కర్,రాష్ట్ర సీనియర్ నాయకులు మాదినేని రామసుబ్బయ్య, రెడ్డి ప్రసాద్, సరోజమ్మ,అతికారి రవి, రాజేశ్వర్ రెడ్డి,శివరాం,రమేష్, శ్రీనివాసులు రాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 27న సామూహిక రుద్ర పూజ

### దాతల ఆర్థిక సహకారముతో నిర్వహిస్తున్నారు బి.యస్ నారాయణరెడ్డి



కాశినాయన, మేజర్‌న్యూస్ : కడప జిల్లా అవదూత కాశినాయన మం డలము పిట్టికుంట గ్రామములోని రామా లయము ఆవరణము నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో మహా పవిత్రమైన మాసం కార్తీక మాసం సందర్భంగా 27వ తేదీ రాత్రి సామూహిక రుద్ర పూజ నిర్వహిస్తున్నట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక సద్గురువులు పరమ పూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ శిష్యులు స్వామీజీ, వేద పండితులచే సామూహిక రుద్ర పూజ నిర్వహిస్తారు. శాస్త్ర బద్ధంగా నమకం చమకం వినసొంపుగా ఉచ్చరిస్తారు. అందరూ ఆహ్వానితులే పూజ అనంతరం పాల్గొనే భక్తులకు పిట్టికుంట గ్రామస్థులచే అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు. అయ్యప్ప స్వాములు అన్నిరకాల మాలవేశిన స్వాములు చుట్టు పక్కన గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు వ్యక్తిగత సంకల్ప పూజలో పాల్గొనేవారు ఈ 9441932390కు సంప్రదించాలన్నారు.

# సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించండి

### ఎంపిడివో అధికారి బాబు

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: సచివాలయ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని పేర్కొన్నారు, మండల ప్రజా పరిషత్ అభ్యర్థి అధికారి బాబు శనివారం నాడు పాపసాహెబ్ పేట గ్రామ సచివాలయంను సందర్శించి, అందులో భాగంగా "హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ మరియు ఎన్ పి సి ఐ సర్వేలను క్లస్టర్ వారీగా పర్యవేక్షించి,సర్వేలని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు, అనంతరం నరసన్న పల్లె గ్రామం లో సీసీ రోడ్డు వేస్తున్న పనులు పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు, సూచనలు అందజేశారు.

# సామాజిక సేవా స్ఫూర్తిని పెంపొందించడమే ఎన్.ఎస్.ఎస్ లక్ష్యం

### ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి స్వప్న



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారి మఠం మండల కేంద్రమైన స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో శనివారం నాడు జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రోజువారి కార్యక్రమాల్లో భాగంగా కళాశాల ఆవరణంలో ఉన్న ముళ్ల చెట్లను, చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రంపించారు సందర్భంగా ప్రోగ్రాం అధికారి స్వప్న మాట్లాడుతూ స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మా కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత పరిసరాలను శుభ్రపరచి అవగాహన కల్పించడం జరిగిందని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి సమాజ హితానికి పాటుపడాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటీ చంద్రశేఖర్, అధ్యాపకులు శారద జగన్ బాల సుబ్బయ్య,తులసి, కుమారి, సందీప్ ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

## ఆర్టీవో ఆఫీస్ నందు రోడ్డు భద్రత అవగాహన సదస్సు.



పీలేరు మేజర్ న్యూస్ స్థానిక తిరుపతి రోడ్డు లోని ఆర్టీవో ఆఫీస్ నందు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి ఆధ్వర్యంలో వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై సంపూర్ణ అవగాహన కలిగించడం జరిగినది. విజయయ కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లైసెన్స్ పొందడం వారి బాధ్యతగా భావించి ఆర్టీవో ఆఫీస్ నందు లైసెన్స్ పొందవలెనని కోరారు వాహన చోదకులు ఓవర్లోడుతో వెళ్లరాదని రోడ్డు భద్రత సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోడ్డు భద్రత కమిటీ మెంబెర్ డాక్టర్ పి.వి.ఎస్ లక్ష్మి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలను హెల్మెట్ ధరించి మాత్రమే నడపాలని తెలియజేశారు. తలపుల పి. హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ యాక్సిడెంట్లు జరిగినప్పుడు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి చేర్చడం అందరూ బాధ్యతగా అనుకోవాలని అన్నారు న్యాయ సలహాదారులు సుధాకర్ రాయలు మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్న వ్యక్తులను కాపాడవలసిందిగా కోరారు. ప్రతి వాహన చోదకులు పోలీసు వారి దగ్గర వారి డ్రైవింగ్ లైసెన్స్ నంబర్ తో పాటు ఆటో నెంబర్ను నమోదు చేయించుకుని పోలీసు వారి ఉత్తర్వుల మేరకు ఆటోలు నడపాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు బోదేషా గౌరవాధ్యక్షులు ఆతిక షఫీ ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది, వాహన చోదకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నరేంద్రమోడీకి తిరుగులేదు

### పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట,మేజర్ న్యూస్బీదేశంలో నరేంద్ర మోడీకి తిరుగులేదని,బిజెపి కి ఎదురే లేదని,కమల వికాసం తోనే దేశం అభివృద్ధి చెందుతుందని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు,నంద్యాల బిజెపి పార్లమెంటు ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు.శనివారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో మహారాష్ట్రలోని 288 స్థానాలు గాను 220 స్థానాలు బిజెపి కూటమి విజయం సాధించి తిరుగులేని ఆధిక్యం తో ప్రజలు ఇచ్చిన తీర్పును ఘన విజయాన్ని పురస్కరించుకొని స్థానిక కార్యకర్తలతో మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మహారాష్ట్రలో అఖండ మెజార్టీతో బిజెపి కూటమిని గెలిపించిన మహారాష్ట్ర ప్రజలందరికీ మొదటిగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపు తున్నామని, ప్రపంచ నాయకుడుగా నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్య క్రమా లు, నీతివంతమైన పరిపాలన కారణంగానే దేశంలో ఎక్కడ ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, మహారాష్ట్రలో కూడా గత ఐదు సంవత్సరాల్లో బిజెపి కూటమి ప్రభుత్వం మంచి సుపరిపాలన అందించిన కారణంగానే తిరిగి ప్రజలు ఆ కూటమిని అత్యధిక మెజార్టీతో మళ్ళీ తిరిగి గెలిపించడం జరిగిందని, కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండబట్టే ఈ అభివృద్ధి సాధ్యమైందని ప్రజలు దీన్ని గుర్తించారని అన్నారు. రాబోవు రోజుల్లో భారతదేశం ఒక విశ్వ గురువుగా చూడాలనే లక్ష్యంతో పని చేస్తున్న నాయకులు మన నరేంద్ర మోడీని 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం కు అందరూ కూడా మద్దతుగా నిలిచి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ ఎప్పుడు కూడా ఈ దేశం పట్ల ప్రేమ చూపకపోవడమే కాకుండా ఎప్పుడు విదేశీయులకు మన శత్రు దేశాలకు వంత పాడుతూ దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్న రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీకి ఈ తీర్పు ఒక పెట్టని కోట లాంటిదని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి పాపయ్య, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్, బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ వేణు ప్రసాద్ రాజు ,బిజెపి పట్టణ కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు, బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం ఆచారి, హరికృష్ణ, నర్సింహులు, టీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల చలో పలమనేరు



రామసముద్రం మేజర్ న్యూస్: ఎస్సి వర్గీకరణకి వ్యతిరేకంగా చిత్తూరు జిల్లా పలమనేరులో ధర్మ యుద్ధాన్ని ప్రకటించారు .అందులో భాగంగా రామసముద్రం మండలం నుండి మాలమహానాడు నాయకులు పలమనేరు పట్టణం నందు జెండామటం కమ్యూనిటీ హాల్ వరకు మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి జెండామటం కమ్యూనిటీ హాల్ వరకు ఊరేగింపు కార్యక్రమం జరిగినది. అనంతరం కమ్యూనిటీ హాల్ నందు భారీ బహిరంగ సభ మీటింగ్ జరిగినది. రామసముద్రం మండలం నుండి అధిక సంఖ్యలో మాలమహానాడు నాయకులు, మాలసోదరులు పాల్గొన్నారు. కార్యక్రమం మాలమహానాడు నాయకులు బి.భాస్కర్, అరికెల పవన్ ,మాల మహానాడు మండల అధ్యక్షులు కృష్ణప్ప, మాల మహానాడు మదనపల్లి నియోజకవర్గ సభ్యులు అంబరీష్, కొమ్ము నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా హక్కుల సభను విజయవంతం చేయండి

రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, డిసెంబర్ 4న విజయవాడలో జింఖానా మైదానంలో జరుగు ప్రజా హక్కుల సభను విజయవంతం చేయాలని సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలుగాలికి వదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం పింఛన్లు మాత్రమే అమలు చేసిందన్నారు. రైతులకు 20వేలు ఇస్తామని రైతులను మోసం చేసిందన్నారు. తల్లికి వందనం అని చెప్పి పంగనామం పెట్టిం దన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఊసే లేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసిందన్నారు. యాభై సంవత్సరాల నిండిన వారికి పింఛన్లు అంటూ గాలికి వదిలేశారు అన్నారు. వాలంటీర్ల కు 10వేలు జీతం అని దగా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వైఖరికి వ్యతిరేకంగా జరిగే చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోరఘునాథ్,రవి తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధవటం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి



సిద్ధవటం మేజర్ న్యూస్ మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్ శనివారం కడప డిఎస్పి వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యను పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని పల్లె ప్రాంతాల్లో ఎటువంటి వివాద సమస్యలు లేకుండా ప్రశాంతత వాతావరణంలో ఉండేటట్టు చూడాలని ఉచిత ఇసుక విధానం ఆయా గ్రామాల పరిధి గృహ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని బద్వేల్,కడప పరిసర ప్రాంతాలకు ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తే అటువంటి వారిపై ఉపేక్షించే పరిస్థితి లేదని అక్రమ ఇసుక రవాణా పై నిఘా వేగవంతం చేసి గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్, సిద్ధవటం, ఒంటిమిట్ట ఎస్సైలు,చిరంజీవి, శివప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ ప్రతిజ్ఞ:



రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ ఐసిడిఎస్ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలను బాలికల విద్యా రక్షణ ఆరోగ్యం, అభివృద్ధి కి ఆటంకం కాకుండా వారి కలలను సహకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. అందువల్ల ఈ ప్రతిజ్ఞను చేస్తున్నామని తెలిపారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాను. నా కుటుంబం నా పరిసరాలు నా గ్రామం , సమాజంలో బాల్యవివాహాలు జరగకుండా చేస్తారని వారు ప్రతిజ్ఞను పొందారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ సుబ్బలక్ష్మి, నిర్మల, అంగనవాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి జిల్లా కేంద్రంలో ఈ నెల 21 తేదీ నుంచి 5 రోజులు శిక్షణ తరగతులను జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ ప్రారంభించారు. జిల్లా లోని ప్రకృతి వ్యవసాయ చేస్తున్న రైతులు అందరూ తప్పకుండా ఈ పంట నమోదు చేసుకోవాలని బీడు భూముల్లో ప్రకృతి వ్యవసాయ కరువు నివారణ మోడల్లను అవలం బించాలన్నారు. రైతులందరితో ఈ మోడల్ వేయించే దిశగా సిబ్బంది అందరూ కూడా కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం డిపిఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒకరు రైతులతో ప్రకృతి వ్యవసాయంలో భాగమైన ఘన జీవామృతం ద్రవ జీవామృతం జీవ ఉత్ప్రేరకాలు ఎక్కువ మోతాదులో తయారు చేయించి వారి సాగుకు వినియోగించుకోవాలని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ పథక మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కేడర్ వారికి ఇది చక్కని అవకాశం తెలిపారు. ఏం టి యూనిట్ ఇన్చార్జి సిబ్బంది పాల్గొన్నారు.

## సుబ్బరామిరెడ్డికి ఘన నివాళులు అర్పించిన యల్లటూరు శ్రీనివాసరాజు



రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం మన్నూరుకు చెందిన ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు అడ్వకేట్ కటారు సుబ్బరామిరెడ్డి ఆకస్మిక మరణం చెందినారు. శనివారం జన సేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు, సుబ్బరామిరెడ్డి ఆయన మృతదేహానికి స్వగృహంలో పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాడసాను భూతిని తెలియజాసారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యల్ల టూరు శివరామరాజు, పత్తి నారాయణ, కొనిశెట్టి రెడ్డయ్య, శివ పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమానికి సబ్ కలెక్టర్‌కి ఆహ్వానం



రాజంపేట, మేజర్‌న్యూస్ రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగే ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం డిసెంబర్ 12వ తేదీన జరిగే కార్యక్రమానికి సబ్ కలెక్టర్ వైఖోం నైదియో దేవి ని రాజంపేట విభిన్న ప్రతిభావంతుల పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ఆహ్వానించడం జరిగింది. ఈ ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమా నికి హాజరవుతా నని హామీ ఇవ్వడం జరిగిందని అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ తెలియజేశారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో రాజంపేట విభిన్న ప్రతిభావంతుల ఉపాధ్యక్షుడు ఖాదర్ బాషా, పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షుడు సుబ్బనరసారెడ్డి, సెక్రెటరీ వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

## నేడు కార్తీక వనభోజన కార్యక్రమానికి తరలిరండి



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ కార్తీకమాసాన్ని పురస్కరించుకుని కాపు (బలిజ) సంఘం ఆధ్వర్యంలో ఆదివారం లక్కిరెడ్డిపల్లి -రాయచోటి మెయిన్ రోడ్, మర్రిచెట్టు దగ్గర, దాసి రెడ్డిమిట్ట సమీపంలో కార్తీక మన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కాపు సంఘం కమిటీ సభ్యులు తెలియజేశారు. ఉదయం 9 గంటలకు ధాత్రీ (ఉసిరి)వృక్షం వద్ద కార్తీక దీపములను వెలిగించి, శ్రీ తులసీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి పూజా కార్యక్రమం నిర్వహించి ప్రసాదము వితరణ చేసి కార్తీక వనసమారాధన చేయడం జరుగును. నలుమూలల నుంచి వచ్చిన బలిజలందరూ సమావేశమై సమస్యల పైన చర్చించి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమం మధ్యాహ్నం 12. 30 గంటలకు వనభోజనం ఏర్పాటు చేయడం జరుగును. చుట్టుపక్కల గ్రామాలకు కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికలను అందజేశారు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

## గుంజన ఏరు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి ఎస్టిమేషన్ : బత్యాల



రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు పట్టణంలోని గుంజన ఏరు వర్షాల కారణంగా కోతకు గురవుతున్న రెడ్ వుడ్ పార్కును కాపాడడానికి ప్రొటెక్షన్ వాల్ నిర్మించనున్నామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు అన్నారు. శనివారం ప్రొటెక్షన్ వాల్ ఎస్టిమేట్ తయారు చేయడానికి అధికారులతో కలిసి బత్యాల చంగల్ రాయలు గుంజన ఏరు ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈ ఎస్టిమేట్ తయారు చేస్తున్నామని ఆయన అన్నారు .రైల్వే కోడూరు గుంజన ఏరుకు ఒడ్డున ఉన్న ఎర్రచందనం పార్క్ వరదల కారణంగా ప్రతి సంవత్సరం కొద్ది కొద్దిగా కోతకు గురౌతుందని, ఎర్రచందనం మొక్కలు చనిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం జరుగుతూ ఉన్నది. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల రాయలు ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. ఆయన సంబంధిత అధికారుల ద్వారా ఎస్టిమేషన్ వేయించమని సూచించగా అధికారులతో కలిసి బత్యాల చంగల్ రాయలు ఎర్రచందనం పార్క్ వైపు ఉన్న గుంజన ఏరును పరిశీలించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరుగున పడ్డ ఎస్‌సిఎస్‌పి కమ్యూనిటీ భవనం



నందలూరు మేజర్ న్యూస్: మండలంలోని పాటూరు .గ్రామ పంచాయతీ పరిది లోని ఎర్రిపాపయ్య గారి పల్లి లో 2013-14 గాను ఎస్ సి ఎస్ పి (దళితవాడ) లకు పాటూరు నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ కి వెళ్లే మార్గంలో ప్రభుత్వ పశువుల వైద్యశాల పక్కన ఏర్పాటు చేసిన ఈ కమ్యూనిటీ హాల్ నిరుపయోగంగా ఉంది . దళితుల కోసం ఏర్పాటు చేసిన ఈ కమ్యూనిటీ భవనం వసతుల కొరత , బాధ్యత లోపం వల్ల చెట్లు పూర్తిస్థాయిలో మొలవడం ద్వారా ప్రజలు వాడుకోలేని పరిస్థితి , ప్రజాధనం ప్రభుత్వ నిధులు లక్షల్లో. భారీ స్థాయిలో వృధా గా ఉందని, మండలనికి సంబంధించిన అధికారులు ఈ భవనాని వాడుకలోనికి తీసుకురావాల్సిందిగా కడప ఉమ్మడి జిల్లాల, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్. డాక్టర్ వి డేవిడ్ కళ్యాణ్ రాజు కోరుతున్నారు.

## అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు నాక్ ఏ ప్లస్ గ్రేడ్ వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌ఎంవి నారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌ఎంవి నారాయణ మాట్లాడుతూ నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ వారు ఎ ప్లస్ గ్రేడ్ ఇవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యారంగా ల లో ఉన్నత ప్రమాణాలు పాటించినందుకు ఈ గౌరవం దక్కిందని వారు తెలియజేశారు. గుణాత్మక విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆధునిక సౌక ర్యాలు, పరిశోధన రంగాలలో నాణ్యతకు నిదర్శనంగా తమ కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ విజయాన్ని సాధించ డానికి తోడ్పడిన డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, ఐక్యూఏసీ సెల్ కో-ఆర్డినేటర్ కె అజయ్ కుమార్ రెడ్డి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బందికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌ఎంవి నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు నాక్ ఏ ప్లస్ గ్రేడ్ లభించడం తమ కళాశాలకు గొప్ప విజయ మన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వారి భవిష్యత్తును మెరుగుపరచడం లో నాక్ ఏ ప్లస్ గ్రేడ్ మా విధేయతకు నిదర్శనమన్నారు. అనంతరం కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి తమ కళాశాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. నాకు ఏ ప్లస్ కళాశాలకు రావడంతో కళాశాలలోని డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాప కులు, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఐటీ రంగం పరుగులు

### - టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్



మదనపల్లె,మేజర్ న్యూస్ :అసెంబ్లీ ప్రాంగణం లో శనివారం టిడిపి సీనియర్ నాయకులు ఎస్.ఏ.మస్తాన్ రాష్ట్ర విద్యా,ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రాధన్యత ఇవ్వా లని విన్నవించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిం చారు.ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ ఐటీ రంగాన్ని మంత్రి లోకేష్ పరుగులు పెట్టిస్తున్నారని,వేలకోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని కొనియాడారు.అదేవిధంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు ఆయన శ్రీకారం చుట్టాలన్నారు.ఎన్డీఏ కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో సరికొత్త పుంతలు తొక్కుతోందని కితాబునిచ్చారు.

## వెంకటాయపల్లి ఆర్.డి.ఎస్.ఎస్ ఫీడర్ ప్రారంభం

సిద్దవటం మేజర్ న్యూస్ ప్రజలకు మూడు ఫేసుల 24 గంటల నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్నామని కడప ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ హరి సేవ్యా నాయక్ తెలిపారు. సిద్ధవటము 33/11 కే వి ఉప కేంద్రము నుండి 11 కే.వి వెంకటాయపల్లి ఆర్.డి.ఎస్.ఎస్ ఫీడర్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత నాణ్యమైన విద్యుత్తు అందించడంలో భాగంగా గృహ అవసరాలకు, వాణిజ్య అవసరాలకు 24 గంటలు త్రీఫేస్ కరెంట్ ఇచ్చుటకు మరియు పరిశ్రమలకు 24 గంటల ఇచ్చి కొత్త పరిశ్రమల స్థాపనకు మరియు ప్రోత్సాహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కడప కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, ఆపరేషన్ మరియు కన్స్ట్రక్షన్, సిద్దవటం సబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# నరసింహ స్వామి సన్నిధిలో వైభవంగా కోటి దీపోత్సవం



బద్వేల్, మేజర్‌న్యూస్, బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వల్లేలవారి పల్లి గ్రామంలో స్వయం భుగా వెలసిన శ్రీ లక్ష్మీనర సింహ స్వామి సన్నిధిలో పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా శనివారం కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే కార్తీక మాసం పురస్కరిం చుకొని మూడవ శనివారం స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన రోజుసంద ర్భంగా వల్లెల వారి పల్లె గ్రామంలో వెలిసియున్న శ్రీ లక్ష్మీనరసిం హ స్వామి దేవస్థానం నందు సూర్యోదయ పూర్వం నుంచే పురోహితుల వేదమంత్రాల నడుమ కనులు పండుగ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారికి ప్రత్యేకంగా తెప్పించిన నవ నదుల గంగా జలాలతో వివిధ రకాల పండ్ల రకాల రసాలతో పాటు, పాలు పెరుగు తేనె పండ్ల రకాలతోస్వామి వారికి వేద పండితులు మంత్రాలు సాక్షిగా అభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని తిలకించేం దుకు తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేక కార్యక్రమాన్ని తిలకించి న అనంత రం స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి అలంకరణ కోసం దూర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా వివిధ రకాల పూలమాలలు తెప్పించి స్వామివారి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకి స్వామివారు దర్శనమిచ్చారు. సాయంత్ర సంధ్యవేళలో పెంచలయ్య స్వామి విజయ స్టోర్స్ అధినేత సముద్రాల విజయ్ కుమార్ వారి సతీమణి అమృతవల్లి ఆధ్వర్యంలో మహాదేవుడైన శివలింగానికి వేద మంత్రాలు సాక్షిగా పూజా ది అభిషేక కార్యక్ర మాలు వైభవంగా నిర్వహించారు. పూజాది కార్యక్రమం అనంతరంవైభవంగా కార్తీక మాసం సందర్భంగా శనివారం కోటి దీపోత్సవం కార్యక్ర మం నిర్వహించారు. వారి ఆధ్వర్యంలో కోటి దీపాలు వెలిగించే కార్యక్రమం ఏర్పాటు చేయ డంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి స్వామి వారిని సన్నిధిలో దీపాలు వెలిగించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజాది కార్యక్రమం అనంతరం భక్తి శ్రద్ధలతో భక్తులు కోటి దీపాలను శివనామస్మరణతో భక్తిశ్రద్ధలతో వెలిగించారు. పూజారి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచితము గానే విజయ్ స్టోర్స్ అధినేత సముద్రాల విజయ్ కుమార్ సకకారముతో ఉచితముగా దీపాలు పంపిణీ చేశారు.భక్తులు ఎలాంటి రవాణా సౌకర్యం వల్ల ఇబ్బందులు గురికాకుండా ఉండేందుకు ఉచిత వాహనాలు ఏర్పాటు చేశారు.భక్తులు కోటి దీపోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దంపతులు మహిళలు చుట్టూ పరిసరాల ప్రాంత ప్రజలు పాల్గొని కోటి దీపాల కార్యక్రమాన్ని తిలకించారు. స్వామివారి నామ స్మరణతో ఆలయ ప్రాంగణ మంత మారు మ్రోగాయి.. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ కర్పూరం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేం దుకు వచ్చిన భక్తులు స్వామివా రి సన్నిధిలో అత్యంత వైభవంగా కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన పెంచల య్యస్వామికి ఆలయ నిర్వహణకు ధన్యవా దాలు తెలిపా రు.అనంత రం దర్శించు కున్న భక్తులకు ఆలయ నిర్వహా కులు తీర్థ ప్రసా దాలుఅందించారు కోటి దీపో త్సవ కార్యక్ర మంలో పాల్గొన్న భక్తులకు దాతల సహకారంతో ఆలయ నిర్వాహకులు అల్పాహార విందును ఏర్పాటు చేశారు.

# బ్రహ్మంగారి శాశ్వత కళ్యాణమునకు హైదరాబాద్ వాస్తవ్యులు లక్ష రూపాయలు విరాళం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం సృష్టికర్త ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ ప్రాంగణంలో జరుగు గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కల్యాణ మహోత్సవమునకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ పట్టణ వాస్తవ్యులు మాణిక్యరాము ధర్మపత్ని సరిత మాఘ శుద్ధ ద్వాదశి రోజున జరుగు కళ్యాణమునకు 100116 (అక్షరాల ఒక లక్ష నూట పదహారు రూపాయలు) విరాళమును చెల్లించినట్లు ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో జరుగు శాశ్వత కల్యాణమునకు ఎవరైనా భక్తులు విరాళం చెల్లించదలచిన వారు బ్యాంకు ద్వారా కానీ లేదా నేరుగా ఆలయ కార్యాలయం వద్ద గాని విరాళమును చెల్లించి తగు రసీదును పొందగలరని మరిన్ని వివరములకు 9502986023 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

# మహిళా మార్ట్‌బి ఆర్థిక ఆదాయ జీవనోపాధి ప్రణాళిక సర్వే

## డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏ.ఆనంద్ నాయక్



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం మండల సమాఖ్య సమావేశ మందిరములో మండల సమాఖ్య ఓబిలు, ఈసీ మెంబర్స్ మరియు గ్రామ సమాఖ్య సహాయ సేవకురాళ్లతో అత్యవసర సమావేశం ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ డి.ఆర్.డి.ఎ ఆనంద్ నాయక్ హాజరు కావడం జరిగింది ఈ సమావేశం లో పిడి మాట్లాడుతూ మండల మహిళా మార్ట్ ఏర్పాటు గురించి, సభ్యుల యొక్క ఆర్థిక ఆదాయ జీవనోపాధి ప్రణాళిక సర్వే, ఓపెన్ నెట్ వర్క్ డిజిటల్ కామర్స్ వివిధ విభాగలను నుంచి ఋణం తీసుకుని ఏయే కార్యక్రమాలు చేస్తున్నారు. అని వారితో మాట్లడటం జరిగినది. అలాగే సామాజిక పెట్టుబడి నిధి రీకవరీ స్త్రీనిధి, ఉన్నతి రుణాలు వసూలు గురించి బ్యాంక్ రుణాలు పొదుపులు వితడ్రా, డిపాజిట్లు విమెన్ లెడ్, జెండర్, ఉల్లాస్, రేషన్ కార్డుసర్వే ప్రకారంగా, మిగిలిపోయిన మహిళ లను సభ్యులను కొత్త గ్రూప్ ఏర్పాటుచేయటం గురించి మాట్లాడటం జరిగింది. అదేవిధంగా సిసి లను సమీక్ష చేయడం జరిగినది. ఈనెల జనరల్ 25 వ తేదీ జెండర్, ర్యాలీ సదస్సు ప్రారంభించడానికి సన్నాహాలు, ఏర్పాటు గురించి జిల్లా కలెక్టర్ చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమాల గురించి ముందుస్తూగా గ్రామ స్థాయిలో చేపట్టవలసిన చర్యలు అవగాహన సంఘ సభ్యులకు శిక్షణ,మొదలగు అంశాలు పై సిబ్బంది అందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం అగ్రప్రసాద్ రాజు, సీసీలు, ఈసీలు, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దూలంవారిపల్లె దళితవాడలో పారిశుద్ధ్య పనులు



కలసపాడు, మేజర్‌న్యూస్ : కడపజిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు, శనివారం సాయంత్రం, వైఎస్ఆర్ కడప జిల్లా పంచాయతీ అధికారి జి.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామ పంచాయతీ మరియు దూలంవారిపల్లి గ్రామ దళిత వాడలో సాయంత్రం ఏడు గంటల నుండి హ్యాబిటేషన్స్ లలో తిరిగి, వీది రోడ్లపై అధ్వాన్న స్థితిలో వున్న మురికి నీరు నిల్వ ఉన్న మట్టి బురదా పారిశుద్ధ సిబ్బందితో శుభ్రపరిచి,ఓహెచ్ ఆర్వోగ్రామాల యొక్క స్థితి గతులను పరిశీలించి పల్లెనిద్ర గ్రామ సచివాలయంలో చేయడం జరిగిందీ వీరి వెంట, పరిపాలన అధికారి, తో పాటు కలసపాడు ఎంపీడీవో మహబూబ్ బి, డి ఎల్ పి ఓ పిఆర్, ఆర్ డి పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచి డి డి ఎల్ పి ఓ, మరియు పి ఆర్ అండ్ ఆర్ డిపంచాయితీ కార్యదరి,సర్పంచ్ మరియు పారిశుద్ధ్యపు సిబ్బంది పాల్గొని వీధుల్లో ఉన్న మురికి నీటిని బురద మట్టి నిల్వ ఉన్న నీటిని కాలువల వెంట పంపించేందుకు రాత్రి 7:30 గంటల నుండి 9బి 30 గంటల వరకు విస్తృతంగా మురికి నీటిని తొలగింపు చర్యలు తీసుకున్నారు డిపిఆర్ఓ రాజ్యలక్ష్మి మరియు కలసపాడు మండలం అభివృద్ధి అధికారిని మహబూబ్ బి తోపాటు సిబ్బంది సచివాలయంలో నిద్రించడం పై గ్రామ పంచాయతీ ప్రజలు అధికారులకు ఎంపీడీవో గారికి అభినందనలు తెలిపారు.



# రెండవ స్థానంలో జమ్మలమడుగు నియోజవర్గం



యర్రగుంట్ల, మెజర్‌న్యూస్ : నగర పంచాయతీ పరిధిలోని కూటమి కార్యాలయము నందు రాష్ట్ర మార్క్ పేడ్ డైరెక్టర్, కడప జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా కడప జిల్లాలో ఒక లక్ష 25 వేల మందిని సభ్యులుగా చేర్చినట్లు తెలియజేశారు. అలాగే నియోజకవర్గం చూస్తే జమ్మలమడుగు నియోజకవర్గంలో 60వేలకు పైగా సభ్యులను చేర్చి రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిపినట్లు తెలిపారు. ఇంకా క్రియాశీల సభ్యుల నియామకం మండల కమిటీ సభ్యుల నియామకం, పోలింగ్ బూత్ కమిటీల సభ్యుల నియామకం తదితర కార్యక్రమాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. డిసెంబర్ ఒకటి నుంచి మండల కమిటీల నియామకం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంస్థాగతంగా భారతీయ జనతా పార్టీ బలపడే దానికి ఏమేమి చర్యలు తీసుకోవాలని అవన్నీ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే సంస్థ ఎన్నికల్లో ఎక్కువమందిని ప్రజాప్రతినిధులను గెలిపించుకొని భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా బలంగా నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశంలోనే అభివృద్ధిని చూసి ప్రస్తుతం జరిగిన మహారాష్ట్ర ఎన్నికలలో 3 వంతుల మెజార్టీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ ఇన్చార్జి మధుసూదన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీనాయకులు నాగరాజు,, మేకల హరి ఓబుల రెడ్డి, బుడ్డా రామసుబ్బారెడ్డి, కత్తి ప్రతాప్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న జడ్జి పద్మశ్రీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటుచేసిన విధాన్ సే సమాదాన్ జాతీయ మహిళా కమిషన్ మరియు జాతీయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో మహిళ న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ సీనియర్ సివిల్ జడ్జి పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి పద్మశ్రీ మాట్లాడుతూ చట్టాల పట్ల మహిళలకు ఉన్న ఆవశ్యకతను వివరించారు. చట్టాల గురించి అవగాహన లేకుండా మహిళలు తమంతట తాము వ్యవహరించడం సరికాదు అన్నారు. ప్రభుత్వాలు మహిళలకు కల్పించిన చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లాయర్లు బ్రహ్మారెడ్డి, కృష్ణలు మాట్లాడుతూ సమాజంలో మహిళలకు రాజ్యాంగం ప్రభుత్వాలు కల్పించిన చట్టాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రాజీవ్ రెడ్డి, ఏఎస్ఐ మూర్తి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో ప్రతి ఏడాది 5000 మందికి అన్నదానం : రామ్ దిన్



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: అన్నదానానికి మించిన సేవ మరొకటి ఏది లేదు అని హిందూ సాహితీ శాస్త్రాలు చెబుతున్నాయి. అన్నదానం చేసిన వారిపై దేవుడి కృపా కటాక్షములు వుంటాయి అని మన పూర్వీకులు చెబు తుంటారు.అన్నదాత సుఖీభవ అని మన పెద్దలు ఆశీర్వదిస్తూ వుంటారు. ఏడాదికి ఒకసారి వేల మందికి అన్నదానం చేస్తూ తన సేవ దాతృత్వాన్ని చాటుకుంటున్న అన్నదాత రామ్ దిన్.ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని భారీఘాట్ బస్తీకి చెందిన రామ్ దిన్ వ్యాపార రీత్యా పులివెందుల ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారు. రామ్ దిన్ ప్రతి ఏడాది కార్తీక మాసంలో అన్నదాన కర్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఐదు వేల మందికి భోజనం అందిస్తూ వున్నారు.కార్తీక మాసంలోని నాలుగు వారాల్లో ఏదో ఒక వారం గండి క్షేత్రం నందు అన్నదానం చేయడం అలవాటుగా రామ్ దిన్ మార్చుకున్నాడు. ఈ కార్తీక మాసంలో ఈ ఏడాది కూడా గండి క్షేత్రం నందు శనివారం ఐదు వేల మందికి భోజనం చేయించి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అతని కుటుంబ సభ్యులతో కలిసి మధ్యాహ్నం బోజనాలు వడ్డించారు.ప్రతి ఏడాది అన్నదానం చేస్తున్న రామ్ దిన్‌నీ గండి క్షేత్రం ఈవో వెంకటసుబ్బయ్య . చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాం దేవ్ బృందం పాల్గొన్నారు.

## కిశోర బాలికల హక్కులపై సదస్సు

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :కిశోర బాలికల హక్కులు, చట్టాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుళాయి బాబు పేర్కొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నాడు మండల ప్రజా పరిషత్ సభ భవనంలో కిశోర బాలికలు వారికున్న హక్కులు చట్టాలపై జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన వారిచేత,సచివాలయంలోని మహిళా పోలీసులకు,సోషల్ వెల్ఫేర్ సహాయకులు,ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లకు,నోడల్ టీచర్లకు,అధ్యాపకులకు, మండల విద్యాశాఖ అధికారి, మండల వైద్యాధికారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు అందరూ తప్పకుండా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలియజేశారు.

## నర్సింగ్ విద్యార్థుల సర్టిఫికెట్ల తనిఖీ



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.నాగరాజు ఆధ్వర్యంలో ఏవో శ్రీదేవి, కడప, అన్నమయ్య జిల్లాలోని 21 నర్సింగ్ కాలేజీలలో జి.ఎన్.ఎం కోర్సు చేయుటకు విద్యార్టుల సర్టిఫికెట్స్ తనిఖీ చేయడం జరిగినది. 600 మందికి గాను 550 మంది హాజరైనారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ సీనియర్ అసిస్టెంట్ చంద్ర సీనియర్ అసిస్టెంట్, నాగేంద్ర జూనియర్ అసిస్టెంట్ హాజరైనారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి



మైదుకూరు , మేజర్‌న్యూస్: మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు మేరకు శనివారం మైదుకూరు మండలంలోని వనిపెంట గ్రామం మహాత్మా గాంధీ జ్యోతి రావు పూలే బాలికల విద్యాలయల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగంకి సంబంధించి సోషల్ వర్కర్ వై. విజయ కుమారి పిల్లలకు బాల్య వివాహాల వల్ల కలిగే పరిణామాల గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి గురించి వివరించడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఓబులమ్మ పిల్లలకు కిషోర్ వికాసం గురించి పిల్లలకు తెలియజేశారు. కుమారి ప్రశాంతి పిల్లల కెరియర్ గురించి ఎడ్యుకేషన్ గురించి భవిష్యత్తును గురించి వారు మంచిగా చదువు కోవాల్సిందిగా తెలియజేశారు. మహిళా పోలీస్ ఇందిరా పిల్లలకు చట్టాలు పొకో చట్టం గురించి అవగాహన కల్పించారు. మహిళా పోలీస్ జయలక్ష్మి విద్యార్థులకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి. వివరించారు. ఈ మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే విద్యార్థులు, ఉపాధ్యాయురాలు నిర్మల, ఉషారాణి, మహిళా పోలీసులు, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## వసతి గృహములో పిచికారి

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



వేముల, మేజర్‌న్యూస్ : వేముల సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు పైరత్రం పిచికారి చేసి, ల్యాబ్ రోటరీ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పరాన్న జీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుందన్నారు. ఎవరికైనా జ్వరం వచ్చినట్లయితే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ల్యాబ్ టెక్నీషియన్ జబీవుల్లా, సూపర్ వైజార్‌లు విజయలక్ష్మి, రమేష్ ఆరోగ్య కార్యకర్త ఆశ్వని ఆశా కార్యకర్త పద్మావతి పాల్గొన్నారు.

## సమస్యల పట్ల పోరాడే వ్యక్తి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

### వసతి గృహ సంక్షేమ అధికారులు



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల కోసం కులం మతం ప్రాంతం చూడకుండా ప్రభుత్వానికి సిఫారసు చేసి పోరాడ గలిగే ఏకైక వ్యక్తి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అని పులివెందులలోని వసతి గృహ సంక్షేమ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనమండలి సమావేశాలలో పులివెందుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ల మరమ్మత్తులు, వాటి బాగోగుల కోసం ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఆయన చొరవతో సాంఘిక సంక్షేమ మంత్రివర్యులు డోల బాల వీరాంజనేయ స్వామి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ మరమ్మతులకు కోటి రూపాయలు కేటాయించినందున పులివెందుల నియోజకవర్గం సహాయ సాంఘిక సంక్షేమ అధికారి మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి స్వగృహానికి వెళ్లి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని దృశ్యాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పి.రామాన్జులు వసతి గృహ సంక్షేమ అధికారులు, జి.ప్రసాద్, ఆర్. గణేష్ బాబు, ఎస్.వెంకటరవీంద్ర. ఎస్. ప్రభాకర్, సి. విక్టర్, ఎల్. సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వేరుశెనగలో సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: వేరుశనగలో సమగ్ర యాజమాన్యంతో అదిక దిగుబడులు సాధించవచ్చు అని పేర్కొన్నారు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ వీరయ్య,శనివారం నాడు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఉటుకూరు నందు బయోటెక్ కిసాన్ హబ్ పథకంలో భాగంగా వేరుశనగలో అధిక ఉత్పాదకతను పెంచడం కోసం,రైతులకు వేరుశనగ విశిష్ట (టిసిజిఎస్-1694) రకం విత్తన పంపిణీ మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బయోటెక్ కిసాన్ హబ్ పథకం యువనిపుణులు గిరీష్ కుమార్ మాట్లాడుతూ ఈ రకం 100 నుండి 105 రోజులకు పంట చేతికి వస్తుందని, వర్షాధారం కింద 8 క్వింటాల నుండి పది క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు,అనంతరం విస్తరణ శాస్త్రవేత్త మహేష్ బాబు మాట్లాడుతూ విత్తనాన్ని మొదట క్రిమిసంహార మందుతో శుద్ధి చేసి,నీడలో ఆరబెట్టి తరువాత శిలీంద్ర నాశినీతో శుద్ధి చేయడంవలన, తద్వారా పంట 30రోజుల వరకు చీడపీడల నుంచి కాపాడుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సాయి మహేశ్వరి, మానస సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## తపాలాతో నగదు బదిలీ పథకాలు ప్రజలు ఉపయోగించుకోండి

### సబ్ పోస్ట్ మాస్టర్



కలనపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు: నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) లింకింగ్ స్టేటస్ ద్వారా ప్రభుత్వ నగదు బదిలీ పథకాలను తపాల శాఖ నుంచి పొందవచ్చని మండల సబ్ పోస్ట్ మాస్టర్ గుర్రం రామ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆధార్‌కు ఎన్పీసీఐఎ పొంద వచ్చునారు. ఈ కార్యక్రమంలో బిపిఎంలు వేణుగోపాల్ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామ కమిటీలను బలోపేతం చేయండి



కేవి పల్లి మేజర్ న్యూస్ మహా జననేత ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నూతన గ్రామ మండల కమిటీలు నిర్మాణం వేగవంతంగా జరుగుతోందని అందులో భాగంగానే పీలేరులో కూడా నిర్మాణాలు బలోపేతం చేయాలని ఎం ఎస్ పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు, ఎం ఆర్ పి ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగలు తెలియజేశారు శనివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం నందు ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిననరేంద్రబాబు, రామకృష్ణ విశిష్ట అతిధులు ఎం.ఆర్.పి.ఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై రవీంద్ర, రాష్ట్ర కార్యదర్శి దుమ్ము చిన్న మాట్లాడుతూ మహా జననేత మందకృష్ణ మాది గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాట ఫలితంగా నేటికీ ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల్లో అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్మానం హర్షించదగ్గ విషయ మని అన్నగారి శ్రమ కష్టం వృధా పోనీకుండా రాష్ట్రాల్లో వర్గీకరణ అమలు చేసుకునేందుకు మరింత శక్తిని కూడగట్టుకునేందుకు గ్రామ, మండల స్థాయి నూతన కమిటీలలో యువతకు ప్రాధాన్యత నిస్తూ కమిటీలు నిర్మాణం వేగవం తం చేయాలని తెలియజేశారు గత 30 సంవత్సరాల ఉద్యమ పోరాటంలో కేవలం ఎస్సీ మాదిగల కోసమే కాకుండా అణగారిన వర్గాల కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్య క్షులు వై రవీంద్ర మాదిగ, రాష్ట్ర కార్యదర్శి చిన్న, ఎంఎస పి పీలేరు నియోజక వర్గం ఇంచార్జ్ వెంకటేష్, కో ఇన్చార్జ్ రెడ్డప్ప, వెంకటా చలపతి, కో ఇన్చార్జ్ వెంకటరమణ, విశ్వనాథ, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, పివి రమణ, వాల్మీకిపురం మండల అధ్యక్షులు బాలకృష్ణ, మండల అధ్యక్షులు హరినాధ, పీలేరు మండల ఇంచార్జ్ నరసింహులు, ఎం ఈ ఎఫ్ నాయకులు రవీశ్వరయ్య, పీలేరు నియోజకవర్గ స్థాయి యువసేన నాయకులు రెడ్డి కుమార్, నరసింహ, నాయకులునాగరాజ, రమణ,దేవేంద్ర, రాము, నరేష్, ఒడ్డయ్య, పాల్గొన్నారు

# పారిశ్రామికవేత్తలుగా ఎదగాలంటే మెళుకువలు అవసరం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదన పల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ% సైన్స్ నందు మాస్టర్ అఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఏ) విభాగం వారు కళాశాల ఎంట్రప్రెన్యూర్ షిప్ డెవల ప్మెంట్ సెల్ (ఈడి సెల్) వారి ఆధ్వర్యంలో "బిల్డింగ్ ఏ సక్సెస్ ఫుల్ కెరీర్ యాజ్ యాన్ ఎంట్రప్రెన్యూర్" అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా డాక్టర్ నల్లబాల కళ్యాణ్,ప్రొఫెసర్,శ్రీవెంకటటేశ్వర కాలేజీ అఫ్ ఇంజనీరింగ్,తిరుపతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి పారిశ్రామిక వేత్తగా ఎదగడానికి ఉన్న మెళకువలను వివరించారు.పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ఎంతో సహాయ సహకారాలను అందిస్తున్నాయని,వాటిని విద్యా ర్థులు ఏవిధంగా అందిపుచ్చుకోవాలో తెలియజేశారు., ఒక భావనను వాస్తవి కతగా మార్చడానికి సృజనాత్మకత,సంకల్పం నిర్మాణాత్మక విధానం అవసర మన్నారు.అమలు చేసే కళలో ప్రావీణ్యం ఉన్నవారు తమ ఆలోచనలను పరిశ్రమలను మార్చడమే కాకుండా సమాజంపై శాశ్వత ప్రభావాన్ని చూపే విజయవంతమైన వెంచర్‌లుగా కూడా మార్చగలరని,మరిన్ని వ్యాపారాలు, వ్యవస్థాపకులు మరియు ఆవిష్కర్తలు ఆలోచనలను వాస్తవికతగా మార్చడంలో సాహసోపేతమైన అడుగులు వేస్తున్నందున,ప్రపంచం సాంకేతికత,ఆరోగ్య సంరక్షణ,సుస్థిరత మరియు అంతకు మించి,పురోగతిని నడిపించడం మరియు అందరికీ జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కల్పనా,విభాగాధిపతి డాక్టర్ ఎన్.నవీన్ కుమార్,ఎంసిఏ ఈడి సెల్ కో-ఆర్డినేటర్ కె.కవిత,డాక్టర్ సి.శివరాజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# టౌన్ బ్యాంకు ఎన్నిక వందేళ్లలో తొలిసారి ఏకగ్రీవం కావడం గర్వకారణం

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : టౌన్ బ్యాంకు ఎన్నికల్లో విజయం టిడిపికి అంకితం చేస్తున్నామని,టౌన్ బ్యాంకు అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు.శనివారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్లతో కలసి ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన టౌన్ బ్యాంకులో వేలాది మంది వ్యాపారులకు,పుర ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించిన ఘనతను సొంతం చేసుకొందని గుర్తు చేశారు.వందేళ్ల చరిత్రలో మొదటిసారి ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక జరగడం ప్రథమమని గుర్తు చేశారు. విజయం సాదించిన టౌన్ బ్యాంకు ఛైర్మన్ మరియు డైరెక్టర్లకు శు భాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం రాష్ట్రానికి సహాయం అందిస్తుండటంతో పోలవరం పనులు పూర్తి చేయడం కాగానే కృష్ణా డెల్టా బ్యాక్ వాటర్ ద్వారా రాయలసీమ సస్యశ్యామలం అవుతుం దని, మూడు పంటలు పండుతాయన్నారు.దేశానికి ఆదర్శ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పాలన సాగుతోందని కొనియాడారు. టౌన్ బ్యాంకు ఛైర్మన్‌నాదెళ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ నామి నేషన్ వేసిన రోజు ఇనామినస్‌గా ఎన్నిక కావడం వందేళ్లలో ఇదే మొదటిసారి అని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్లు,నాయకులు షంషీర్,నాగూర్ వలి,కలకడ వేణు గోపాల్, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,రాజేష్,జంగాల శ్రీనివాసులు, అన్వర్ బాషా, జెసిబీ వేణు,ఎంపిటీసి దేవేంద్ర, మంజునాథ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తల సంబరాలు




ఒంటిమిట్ట మేజర్ న్యూస్ మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో బిజెపి 288 స్థానాలకు గాను 220 స్థానాల్లో విజయభేరి మోగించిన ఫలితాలు వెలవడంతో శనివారం ఒంటిమిట్ట మండలం బిజెపికి చెందిన నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకొని కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఎటువంటి కష్టాలు లేకుండా అభివృద్ధి పదంలో జీవిస్తారన్న నమ్మకంతో ధైర్యంతో ప్రజలు ఎన్నికల్లో బిజెపి పార్టీ నుంచి పోటీ చేసిన నాయకులను గెలిపించడం సంతోషదాయకం అన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షుడు బాలరాజు .శివరాజు, పాటూరి .గంగిరెడ్డి, భాను ప్రకాష్ రాజు, ప్రతాపరెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, రామయ్య, హిమగిరినాథ్, జోహార్ సింగ్, బోడయ్య పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

సిద్ధవటం మేజర్‌న్యూస్ మండల కేంద్రమైన సిద్దవటం గాండ్ల పాలెం పెన్నానది నుండి బద్వేలుకు ఇసుక తరలిస్తుండగా శనివారం రెండు ట్రాక్టర్లు పట్టుకున్నట్లు సిద్ద వటం ఎస్సై చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం రావడం తో సిబ్బందితో వెళ్లడం జరిగిందన్నారు. ఇసుకను ట్రాక్టర్ల ద్వారా బద్వేల్ తరలిస్తుండగా పట్టుకుని స్టేషన్ కు తరలించామన్నారు. ఈ మేరకు పట్టుబడిన ట్రాక్టర్లను తహసి ల్దార్‌కు అప్పగిస్తామన్నారు. గృహ నిర్మాణాలకు ఆయా గ్రామ ప్రజలకు మాత్రమే ఉచితంగా ఇసుక రవాణా చేయాలన్నారు. దూర ప్రాంతాలకు ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

# రోడ్డు పనులు ప్రారంభించిన పోతుల సాయినాథ్



మొలకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం ముల కలచెరువు మండలం కదిరినాథునికోట గ్రామం గొడ్డవులకోట నందు తంబళ్ల పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ఆధ్వ ర్యంలో పల్లె పండుగ కార్యక్రమం నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం. కాంట్రాక్టర్ మల్లెం అనిల్ ప్రారంభించారు . ఈ సందర్భంగా గొడ్డవులకోట ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ గత ప్రభుత్వం ఉన్నప్పుడు రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో రోడ్లు రూపుదిద్దు కుంటున్నాయని మరియు ప్రభుత్వం ఇచ్చే పథకాలు కూడా సకాలంలో ప్రజల వద్దకు చేరుకుంటున్నాయని కూటమి ప్రభుత్వంలో చాలా సంతోషంగా ఉన్నామని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములకలచెరువు మండలాధ్యక్షుడు సురేంద్ర, కార్యదర్శి సుదర్శన్, కార్యదర్శి కామాక్షి అంజి, ఆవుల శంకర, ప్రభాకర, సీనియర్ నాయకులు పవన్ రెడ్డి, భరత్ రెడ్డి, హరి మరియు జనసేన నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# శ్రీసత్యసాయి బాబా జయంతి వేడుకలు




మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం,పెంచుపాడు రోడ్డు నందు గల భగవాన్ శ్రీసత్యసాయి సేవా మందిరం నందు భగవాన్ శ్రీసత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించడం జరిగింది.భగవాన్ శ్రీసత్యసాయి బాబా 99వ జయంతి సందర్భంగా బాబా ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రార్థిస్తూ, సత్యసాయి బాబా జయంతి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం సత్యసాయి మందిరంలో ఉదయం ఓంకారం, సుప్రభాతం,నగర సంకీర్తన,పతాక ఆవిష్కరణ,శ్రీసత్యసాయి సహస్ర నామార్చన మధ్యాహ్నం స్వామి వారి చిత్ర పటం ఊరేగింపు,మహా నారాయణ సేవ, మహిళలకు చీరలు,పురుషులకు పంచె షర్ట్స్ పంపిణి చేయడం జరిగింది. పేదలకు బాబా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.సాయంత్రం భజన,ముఖ్య అతిథుల ఆధ్యాత్మిక ప్రసంగాలు కొన సాగాయి. అదేక్రమంలో స్వామి వారికి ఉయ్యాలోత్సవం,మహా మంగళహారతి,ప్రసా వినియోగం తదితర కార్యక్రమాలు పండుగ వాతావరణంలో నిర్వహించారు.సత్యసాయి సేవాసమితి మరియు అనుబంధ భజన మండలా ఆధ్వర్యంలో సత్యసాయి సేవా మందిరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ శ్రీసత్యసాయి సేవా సంస్థల ద్వారా ట్రస్టుల ద్వారా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారని పేర్కొన్నారు.

## ప్రకటన

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం చిట్లూ రు గ్రామం పాలన్న గారి పల్లెలో ఉన్న శ్రీ రామాలయం ను దేవాదాయ చట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియుపబ్లికేషన్ చేయుటకు అభ్యం తరం ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన పది రోజుల్లోగా రాయచోటిలో జిల్లా దేవా దాయ అధికారి వారికి శ్రీ సి శివయ్య ఒక ప్రకటనలో తెలియ జేయడమైనది.

## ప్రకటన

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం చిట్లూరు గ్రామం సోమరాయుని పేటలో ఉన్న శ్రీ అభయహస్త ఆంజనేయ స్వామి దేవాలయంను దేవాదాయ చట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయు టకు అభ్యంతరం ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన పది రోజుల్లోగా రాయచోటిలో జిల్లా దేవాదాయ అధికారి వారికి తెలియజేయగలరని ఇన్స్పెక్టర్ శ్రీ సి శివయ్య ఒక ప్రకటనలో తెలియ జేయడమైనది.

# కలకడలో కలెక్టర్ సుడిగాలి పర్యటన





కలకడ,మేజర్ న్యూస్ ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, అన్నమయ్య జిల్లావ్యాప్తంగా వివిధ మండలాలలో సుడిగాలి పర్యటన నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం, కలకడ మండలంలో చేపడుతున్న ప్రభుత్వ పనులపై కలకడ ఎంపీడీవో కార్యాలయంలో వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారాలు, అపార్ ఐడీల మంజూరు, తదితర అంశాలలో కలకడ మండల సిబ్బంది బాగా పనిచేస్తున్నారని దీనిని ఇలాగే కొనసాగిం చాలని వారికి సూచించారు. సర్వే రాళ్లపై గుర్తులు చెరిపి వేసే కార్యక్రమం గురించి మాట్లాడుతూ.... సర్వే రాళ్లపై ఎలాంటి పేర్లు గుర్తులు ఉండరాదని,ఈ పనిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలో ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణాల గురించి సమీక్షిస్తూ మండలంలో ఎన్ని ఇల్లు పూర్తయ్యాయి, పూర్తికాని ఇళ్లకు ఎటువంటి సమస్యలు ఉన్నాయి వంటి ప్రశ్నలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. అక్రమంగా పట్టా పొందిన వాళ్లను ఎవరినైనా గుర్తించి ఉంటే పట్టాను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్, ఎంపీడీవో, వీఆర్వో, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి లోన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం మండలంలోని మాదిగ పల్లె అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ ఉన్న వసతులపై ఆరా తీసి అంగన్వాడి కేంద్రానికి చెందిన సిబ్బందికి తగు సూచనలను చేశారు. అనంతరం బాట వారి పల్లి గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి అక్కడి విద్యార్థినిలతో పాఠశాలకు సంబంధించిన వసతులు మరియు సమస్యలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో త్రాగునీటికి ఆరో ప్లాంట్ ను త్వరగా ఏర్పాటు చేయాలని ఎంఈఓని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎర్రకోట వారి పల్లె పంచాయతీ, వెంకటగారిపల్లె గ్రామంలో చేపడుతున్న సిసి రోడ్డు పనులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలను చేశారు. ఈ పర్యటనలో కలకడ మండల తాహసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో అబ్దుల్ రహీం, హౌసింగ్ అధికారులు, మండల సర్వేయర్, ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ కాశినాయన ఆరాధనా మహోత్సవం

కాశినాయన, మేజర్న్యూస్ : డిసెంబర్ 14 నుంచి 15వ తేదీవరకు శ్రీ శ్రీ శ్రీ కాశినాయన ఆరాధనా మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది మఠం నిర్వాకులలు తెలిరారు. ఈ మహొాత్సవాలు అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. ఈ జ్యోతి క్షేత్రమునకు మార్గము గిద్దలూరు (ప్రకాశం జిల్లా) నుండి పోరుమమిళ్ల (కడప జిల్లాకు) పోవు దారిలో అమగమం పల్లె మీదుగా కలదు. కలసాపదు, ఓబుళాపురం పోవు దారిలో నరసాపురం, బాలాయపల్లి, వరికుంట్ల మీదుగా.. గుంతకల్-గుంటూరు నుండి రైలు మార్గంలో వచ్చువరు గిద్దలూరు రైల్వే స్టేషన్లో దిగవలేను...గిద్దలూరు రైల్వే స్టేషన్ నుంచి ఆర్టీసి వారు ప్రత్యేక బస్ సౌకర్యం కల్పించారన్నారు.

# సభ్యత్వ నమోదులో రాష్ట్ర చరిత్రను బద్దలు కొట్టిన ఘనత రాజంపేటదే

### తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి





రాజంపేట, మేజర్న్యూస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర చరిత్రను బద్దలు కొట్టిన ఘనత రాజంపేటదే అని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మేడా విజయ శేఖర్ రెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజంపేట ఎమ్మెల్యే సీటు ఓడిపోవడం కొన్ని అనివార్య కారణాల వల్ల జరిగిందని, దానికి ధీటుగా రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా 80 వేలకు పైగా సభ్యత్వ నమోదులు చేసి రాష్ట్ర చరిత్రను బద్దలు కొట్టిన ఘనత రాజంపేట తెదేపా నాయకులకు కార్యకర్తలకు దక్కుతుందన్నారు, రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి రెఫరల్ కోడ్ లో 40 వేలకు పైగా సభ్యత్వ నమోదు చేశామన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా సభ్యత నమోదు కార్యక్రమాలు చేసి పల్లె పల్లెలో టిడిపి నాయకత్వాన్ని బలోపేతం చేస్తానని ఆయన అన్నారు. టిడిపి అధినాయకత్వం ఇప్పటికే రాజంపేట పై ప్రత్యేక దృష్టి పెట్టిందని రాజంపేట ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. తెదేపా కార్యకర్తలు రాజంపేట నియోజకవర్గం లో ఎవరూ అధైర్య పడవద్దని అందరికీ అండగా ఉంటానని, ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని కార్యకర్తలకు ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

### సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల, మేజర్న్యూస్ : పులివెందుల నియోజకవర్గంలో 6 మందికి రూ.11.15 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ, శనివారం సాయంత్రం పులివెందుల లోని ఎమ్మెల్సీ స్వగృహం నందు నియోజవర్గంలోని పలు గ్రామాలు చెందిన 06 గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.11,15,847 సహాయం చెక్కులను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం పరిధిలోకి రాని వైద్య సేవలు పొందిన పేదలకు అండగా నిలిచేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కాంబల్లి గ్రామానికి చెందిన ఇసుకపల్లి వర్షిని రెడ్డికు రూ. 8,34,000, బూచుపల్లి గ్రామానికి చెందిన మార్తల లక్ష్మీదేవి కు రూ.1,00,000, అగడూరు గ్రామానికి చెందిన సారెడ్డి గంగిరెడ్డి కు రూ.62,038/-, సుంకే సుల గ్రామానికి చెందిన క్రిష్టిపాటి శ్వేతా కు రూ.60,000, ఉలిమెళ్ళ గ్రామానికి చెందిన కుం చపు వెంకట శివకు రూ.52,809 మరియు మిద్దె రాధాకు రూ.7000 ఆర్థిక సహాయం మం జూరు కాగా లబ్ధిదారులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటాం...!

### బద్వేల్ ఆర్.డి.ఓ చంద్రమోహన్..





బద్వేల్, మేజర్న్యూస్:బద్వేల్ మున్సి పాలిటీ పరిధిలో గత ప్రభుత్వంలో ప్రభుత్వ భూ ములు విచ్చలవిడిగా ఆక్రమణదారులు ఆక్రమిం చారన్నారు. ఆక్రమణదారులకు సంబంధిత అధి కారులు సహకరించినట్లు విచారణలో తేలితే వారిని కఠినంగా శిక్షిస్తామని బద్వేల్ ఆర్.డి.ఓ చంద్రమోహన్ తెలిపారు. శనివారం స్థానిక రెవి న్యూ డివిజన్ కార్యాలయం నందు మునిసిపల్ కమీషనర్, బద్వేల్, గోపవరం తహసీల్దార్లు, రెవె న్యూ సిబ్బంది, పురపాలక సంఘంలోని సెక్రట రీలతో ఆర్.డి.ఓ చంద్రమోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి మాట్లా డుతూ డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూములు గురికాకుండా సంబదిత అధికారులు పతిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవ్వడంలో సిబ్బంది పాత్ర వున్నట్లు తేలితే కఠిన చర్యలు చర్యలు తప్పవని హెచ్చరించారు. బద్వేల్ డివిజనల్ పరిధిలో ప్రభు త్వానికి చెందిన కుంటలు,చెరువులు, పోరంబోకు భూములు, వంక పోరంబోకు భూములు, హౌసింగ్ లేఔట్, డ్రైనేజీ కాలువలపై ఓపెన్ స్పేస్లు ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నా రు. బద్వేల్ డివిజన్లో ప్రధాన రహదారాలు వెంబడి రోడ్డుకు అడ్డంగా నిర్మాణాలు, అదేవిధంగా రోడ్డు సమీపంలో బంకులు, తాత్కాలిక నిర్మా ణాలు,స్టెప్స్, డ్రైనేజ్లను ఆక్రమించడం, ముందుకు రేకులు వేసుకో వడం వంటి చేపట్టరాదన్నారు. ఎవరైనా అలాంటి నిర్మాణాలు చేపట్టిన ట్లయితే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, తొలగించని ఎడల రెవె న్యూ మున్సిపాలిటీ సిబ్బందితో తొలగించి వారిపై చర్యలుతీసుకుంటా మన్నారు. ఈ సమావేశంలో బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్ర మోహన్ తో పాటు,బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, బద్వేల్ తహశీల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు,గోపవరం తహశీల్దార్ త్రిభు వన్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# గోకుల నిర్మాణాలలో నాణ్యత లోపించరాదు : ఏపీడి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో మంజూరైన గోకులాల నిర్మాణాలు పటిష్టంగా ఉండాలని నాణ్యత లోపించరాదని ఉపాధి హామీ ఏపీడి మధుబాబు హెచ్చరించారు. శనివారం ఆయన ఏపీవో అంజనప్ప , ఈసీ రామన్న తో కలిసి తంబళ్లపల్లె, గోపి దీన్నె పంచాయతీలలో జరుగుతున్న గోకులాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్మాణానికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. మండలానికి మంజూరైన 50 గోకులాల నిర్మాణం పనులను త్వరగా ప్రారంభించాలని సూచించారు. గోకులాలు పూర్తయితే లబ్ధిదారులు పాడి పశువులతో పాల ఉత్పత్తితో పాడి రైతులు అభివృద్ధి చెంది ఆర్థిక అభివృద్ధి సాధించడం ఖాయమని చెప్పారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ శంకర, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, వేమ నారాయణ, లోకేష్, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, టిడిపి నాయకులు ధన శేఖర్,శ్రీనివాసులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కటారు సుబ్బరామిరెడ్డికి బత్యాల నివాళి



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట పట్టణం మన్నూరు నివాసి సీనియర్ అడ్వకేట్ "కటారు సుబ్బరామిరెడ్డి"శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందగా శనివారం ఆయన సుబ్బరామిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత ఆర్ట్ క్యాంపు మెంటార్‌గా డా: కోట మృత్యుంజయ రావు



కడప, వైవీయూ, మేజర్‌న్యూస్: ముంబైలోని ప్రతిష్టాత్మకమైన కోకుయో క్యామ్లిన్ ఆర్ట్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న దక్షిణ భారతదేశ పెయింటింగ్ క్యాంపునకు రెండు తెలుగు రాష్ట్రాల తరఫున మెంటార్ గా వైవియు లలిత కళా విభాగం అధిపతి డా. మృత్యుంజ య రావు ఎంపికయ్యారు. ఈ మేరకు కామ్లిన్ ఫౌండేషన్ నుంచి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ నెల 25 నుంచి 30 తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం లో హంపి లో ఉన్న హంపి యూనివర్సిటీ క్యాంపస్ లో ఈ క్యాంపు జరగనున్నది. దక్షిణ భారత దేశంలో ఉన్న అన్ని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ల నుండి ఎంపిక చేయబడిన దాదాపు 80 మంది యువ చిత్రకారులు పాల్గొంటు న్నారు. ఈ కార్య క్రమం లో మృత్యుంజయ రావు మెంటార్ గా వ్యవహరిస్తారు.కాగా డాక్టర్ మృత్యుంజయ రావు ఎంపిక పట్ల యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్త పద్మ , ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి , డీన్ ఆచార్య కంకణాల గంగయ్య , ప్రజా సంబంధాల విభాగం సంచాలకులు డాక్టర్ సి సరిత, అధ్యాపకులు సిబ్బంది అభినందించారు

# అసంపూర్తి పక్కా గృహాలు పూర్తి చేయండి

### ఏఈ సుజాత



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ తంబళ్లపల్లె మండలంలో గత ప్రభుత్వంలో మంజూరై అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయడానికి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు హౌసింగ్ ఏఈ సుజాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె హౌసింగ్ ఇంచార్జ్ డి ఈ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పలు దశలలో నిర్మాణంలో ఉన్న పక్కా గృహాల లేఅవుట్లు పరిశీలన తోపాటు నిర్మాణం చేయని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. గతంలో మంజూరైన పక్కా గృహాలు నిర్మించుకోకపోతే భవిష్యత్తులో పక్కా గృహాలు మంజూరు కావని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో గతంలో పక్కాగృహం మంజూరు కాని నిరుపేద లబ్ధిదారులు పక్కా గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆమె వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అధికారులూ... ఓసారి ఇటు చూడరూ!



చిట్వేలి మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కార్యాలయాల సముదాయం నిత్యం జనసంచారం ఉండే ప్రాంతం విద్యుత్ తీగలను గమనిస్తే ప్రమాదగంటికలనుమోగిస్తూ ఉన్నాయివిద్యుత్ తీగలు చెట్ల మధ్యలో పోతూ ఉన్నప్పటికీ కూడా విద్యుత్ అధికారులు నిత్యం అక్కడికి వస్తూ ఉంటారే కానీ సమస్య పైన దృష్టి పెట్టకపోవడం బాధాకరము మండల మెజిస్ట్రేట్ కార్యాలయమైన తాసిల్దార్ కార్యాలయం ముందు భాగాన విద్యుత్ వైర్లు టైట్ గా లేక ఫ్రీగా ఉండటంవల్ల పెద్దగా గాలివాన తోలితే వైర్లు ఒకదానికొకటి కలుసుకుంటూ ఉండటం వలన ప్రమాదం పొంచి ఉంది ముఖ్యంగా మండల కార్యాలయాలలో కంప్యూటర్ సిస్టమ్స్ ఉండడం అనేక రకాల ఇంపార్టెంట్ కార్యక్రమాలు కూడా జరుగుతూ ఉంటాయి మండల కార్యాలయాల సముదాయం తాసిల్దార్ కార్యాలయం ఎదురుగనే ఇలా ఉంటే సమస్య గురించి పట్టించుకోవాల్సిన అవసరం ఖచ్చితంగా అధికారుల పైన ఉంటుంది చాలాసార్లు అధికారులు దృష్టికి సమస్య పోయినప్పటికీ తాత్కాలిక పరిష్కారం చూపుతున్నారే కానీ దీర్ఘకాలిక పరిష్కారం చూపడం లేదు తక్షణమే మండల అధికారులు స్పందించి ఇక్కడ ఉన్నటువంటి సమస్యను పరిష్కారంనికి ప్రయత్నం చేయగలరని ముక్తకంఠంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించండి

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: సచివాలయ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని పేర్కొన్నారు, మండల ప్రజా పరిషత్ అభ్యర్థి అధికారి బాబు శనివారం నాడు పాపసాహెబ్ పేట గ్రామ సచివాలయంను సందర్శించి, అందులో భాగంగా "హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ మరియు ఎన్ పి సి ఐ సర్వేలను క్లస్టర్ వారీగా పర్యవేక్షించి,సర్వే లని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు, అనంతరం నరసన్న పల్లె గ్రామం లో సీసీ రోడ్డు వేస్తున్న పనులు పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు, సూచనలు అందజేశారు.

# పల్లె పండుగ పనులలో పురోగతి సాధించాలి

### కలెక్టర్ శ్రీధర్ చామకూరి




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: పల్లె పండుగ పనులలో పురోగతి సాధించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పల్లె పండుగ పనులు అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు నీటి వసతి తదితర అంశాలపై కలెక్టర్ పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ నీటి సరఫరా శాఖ ఐసీడీఎస్ శాఖ అధికారులు, సిబ్బంది ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండుగ పనులలో పురోగతి సాధించాలని, 100% పనులు గ్రౌండ్లింగ్ అవ్వాలని ఎంపీడీవోలను, పంచాయతీరాజ్, డ్వామా శాఖల సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించి పురోగతి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఎస్ ఈ ని మరియు పిడి డ్వామాను ఆదేశించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నీటి వసతి ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారి ప్రసన్న కుమార్‌ను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్ల ఏర్పాటు పై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి పురోగతి సాధించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని మరియు ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. సమావేశంలో పంచా యతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఎస్ఈ దయాకర్ రెడ్డి, పిడి డ్వామా వెంకట రత్నం, ఐసిడిఎస్ పిడిరమాదేవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, పాల్గొన్నారు.

# నేడు తొగటవీర క్షత్రియుల వనభోజనం



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: నేడు కనుమలోపల్లిలోని 108 శివ లింగాల మహాలింగేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించేతొగటవీర క్షత్రియుల కార్తీకమాసవనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగరశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కళ్యా సుధాకర్, పల్లా నరసింహారావులు తెలిపారు. సంఘం కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్, రాష్ట్ర, జిల్లా, నగర సంగం నాయకులు పాల్గొంటారని తెలిపారు. అతిధుల సందేశం, పవిత్ర వనభోజన ప్రసాదం స్వీకరణ తరువాత నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరిస్తామన్నారు. మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. కుటుంబ సమేతంగా తొగటవీర క్షత్రియులు వనభోజన కార్య క్రమంలో పాల్గొని ఈశ్వర కటాక్షం పొందాలనివారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి సుబ్రహ్మణ్యం, కోశాధికారి టేకూరు సుదర్శన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లా మురలీ కృష్ణయ్య, ఉపా ధ్యక్షులు చౌడం సూరిబాబు,బోలిశెట్టి వెంకట స్వామి, దొండ్ల వెంకటరమణ, బొలిశెట్టి వెంకట సుబ్బయ్య, వెలిగండ్ల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## చింతకుంట మహేశ్వర్ రెడ్డి అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో కొలువై ఉన్న శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని అయ్యప్ప స్వాములకు చింతకుంట మహేశ్వర్ రెడ్డి బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ముందుగా శ్రీ మిట్టమల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకొని అనంతరం చింతకుంట మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను మాజీ ఆలయ చైర్మన్ ఒనిడా సుబ్బారెడ్డి స్వామి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు స్వయంగా వారి చేతులమీదుగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి మాజీ ఆలయ చైర్మన్ వెంకటసుబ్బయ్య మరియు గురుస్వాములు అయ్యప్ప స్వామి భక్తులు చింతకుంట మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు బీమా.. రైతులకు ధీమా..!

### పిఎం స్పెషల్ బీమా యోజన పథకం - టిడిపి నాయకుడు సూర్యనారాయణ రెడ్డి

బద్వేల్, మేజర్‌న్యూస్: ప్రకృతి సహకరించక పంట నష్టపోతే పడిన కష్టం..అప్పులు చేసి పెట్టిన పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరుగా మారిందంటే ఏమి దిక్కు తోచదు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అన్నదాతలను ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పనాయకుడు ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేస్తూ వారికి అండగా నిలిచేందుకు చర్యలు చేపడుతున్నాయి. ఈసారి రబీ లో నువ్వులు ,మినుము, ప్రొద్దుతిరుగుడు, బుడ్డ సెనగ, వేరుసెనగ ,జొన్న, వరి పంటలకు బీమా సదుపాయం కల్పిస్తున్నారు.ఈ మేరకు మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. వరి పంటకు సంబంధించి ప్రీమియం చెల్లింపు డిసెంబర్ 31 వరకు గడువు ఇవ్వగా రైతులు ఎకరాకు రూ630 చెల్లించాల్సి ఉంది.అలాగే ఇతర పంటలకు ప్రీమియం చెల్లింపుకు సంబంధించి డిసెంబర్ 15 వరకు గడువు ఉండగా బుడ్డ సెనగకు ఎకరాకు రూ480, మినుములు రు 285 , నువ్వులు రు 185, వేరుశనగ రు480, జొన్న రు315, ప్రొద్దుతిరుగుడు ఎకరాకు రు300 చెల్లించాల్సి ఉందన్నారు. రబీలో పంట రుణాలు తీసుకున్న వారికి బ్యాంక్ అధికారులే బీమా వివరాలు నమోదు చేస్తారు. రుణాలు తీసుకొని వారు రైతు సేవ మీ సేవ కేంద్రాల్లో చేసుకోవాలి. వెబ్ సైట్ లోఈ క్రాప్ తో పాటు రైతు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డ్ బ్యాంక్ ఖాతా వివరాలు పొందుపరచాలి. అనంతరం ఆన్లైన్లోనే నిర్దేశిత రుసుము చెల్లిస్తే రసీదు బీమా పత్రం వస్తాయి. రసీదులను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలి. విపత్తుల సమయంలో ఎక్కువ పంట నష్టం జరిగితే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. పంట నష్టాన్ని అంచనా వేసి బీమా సొమ్మును రైతుల బ్యాంకులో జమ చేస్తారు. ప్రభుత్వాలు కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్విని చేసుకోవాలని ప్రీమియం చెల్లించడం ద్వారా విపత్తు సమయంలో ప్రభుత్వ సాయాన్ని పొందాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం రైతులకు ఆయన సూచించారు.



## దశరథ మహారాజుస్వామి దేవస్థానం నందు అయ్యప్ప స్వాములకు బిక్ష



చక్రాయపేట, మేజర్‌న్యూస్: కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం రాయచోటి వేంపల్లి ప్రధాన రహదారి రోడ్డు మార్గాన కొలువై ఉన్న దేవరగుట్టపల్లి నాగులగుట్టపల్లి మధ్యలోత్రేత యుగంలో వెలసిన భగవంతుడైన శ్రీరామచంద్రుని తల్లిదండ్రులు కౌసల్య సుమిత్ర కైకేయి శ్రీ దశరథ మహారాజు దేవస్థానం నందు అయ్యప్ప స్వాములకు శనివారం బిక్ష ఏర్పాటు చేశారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ ఆలయంలో ప్రతి శనివారం అన్నదానం జరుగుతుంది .ఈ కార్యక్రమానికి స్వామివారి అన్న ప్రసాదం దాత పూజారి లక్ష్మీనారాయణ వారి కుటుంబ సభ్యులు ఆలయ ధర్మకర్త రామసుబ్బయ్య, మాజీ సర్పంచ్ సుబ్బ రామయ్య, అయ్యప్ప స్వాములు, భక్తులందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలని దశరథ మహా రాజు స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిపించడం జరుగుతోంది తెలియజేశారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యాసరచనతో సృజనాత్మకత పెరుగుతుంది

### వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి

పులివెందుల, మేజర్‌న్యూస్ : సత్యసాయి సేవా సమితి వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వేంపల్లి ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు నేడు పుట్టపర్తి సాయి బాబా జన్మదిన సందర్భంగా సాయిబాబా ఆలయంలో బహుమతులు సత్యసాయి సేవా సమితి బృందం ప్రధానం చేయడం జరిగింది. వేంపల్లిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు తెలుగు టీచర్ ఉషారాణి తో కలిసి వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి,జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు విద్యార్థులను అభినందించడం జరిగింది వారు మాట్లాడుతూ భగవంతుడే నా నిజమైన మిత్రుడు అనే అంశం మీద పాఠశాలలోని విద్యార్థనిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ వ్యాసరచన పోటీలో మొత్తం 60 మంది విద్యార్థినీలు పాల్గొన్నారు ఈ వ్యాసరచన పోటీల్లో ఇంగ్లీష్ మీడియంలో మొదటి బహుమతి గర్విత తివారీ రెండవ బహుమతి పావని మూడవ బహుమతి వైదీపిక తెలుగు మీడియంలో మొదటి బహుమతి కే నాగ పూజిత రెండవ బహుమతి పల్లవి మూడవ బహుమతి డి భావన గెలుపొందారు పోటీల విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ నారాయణమ్మ తెలుగు టీచర్ ఉషారాణి



వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు అభినందించారు.

## ప్రభాకర్ రెడ్డికి ఈనెల 30న డాక్టరేట్ ప్రధానం



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : కల్చరల్ అకాడమీ ఆసియా ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నవంబర్ 30వ తేదీన అవార్డు సెరెమని 2024 కార్యక్రమం జరగనున్నది. వాటిలో భాగంగా పులివెందుల ప్రాంతం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కె.ప్రభాకర్ రెడ్డి, పులివెందుల సరస్వతి ఆస్బెస్టాస్ మైన్స్ లో మేనేజర్ గా సేవలు అందరి ఆదర అభిమానాలు పొందడం జరిగిందని, ఈనెల నవంబర్ 30 వ తేదీ శనివారం తమిళనాడు రాష్ట్రంలోని హెరీసూర్ లో హెరీటల్ హిల్స్ లో శనివారం ఉదయం 10:15 గంటలకు జరగనున్నదని, కే.ప్రభాకర్ రెడ్డికి సేవారంగాలలో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను గౌరవ డాక్టరేట్ ను కే. ప్రభాకర్ రెడ్డికి ప్రధానం చేయనున్నదని ఈ మేరకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా సరస్వతి అస్పెస్టాస్ గనుల యాజమాని వై ప్రకాష్ రెడ్డి, సహోదరులు మోహన్ రెడ్డి, వాసుదేవ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని వారు కోరుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

# శివాలయం కుంటను కాపాడి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలి

### దేవాదాయ శాఖ అధికారులు కోరిన సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని

బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలో నీ శివాలయం కుంటను భూకబ్జాదాల నుండి కాపాడి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని అలాగే వారి పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఎం బద్వేల్ పట్టణ నాయకుడు ముడియం చిన్ని డిమాండ్ చేశారు శనివారం ఉదయం పట్టణంలోని దేవాదాయ శాఖ ఈవో రామలింగేశ్వర రెడ్డికి శనివారం వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సిపిఎం బద్వేల్ పట్టణ నాయకుడు ముడియం చిన్ని మాట్లాడుతూ. బద్వేల్ పట్టణంలోని శివాలయం కుంటను కొందరు భూకబ్జాదారులు ఆక్రమించి బేస్ మట్టాలు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని మరికొందరు శివాలయం కుంటను పూడ్చుకుంటూ పైరు పెడుతున్నారని వారి తెలిపారు .అలాంటి వారి పైన ఎందుకు రెవెన్యూ అధికారులు మున్సిపాలిటీ అధికారులు దేవదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని దాని వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ఎవరైతే ప్రభుత్వ స్థలాలు కుంటలు చెరువులు ఆక్రమిస్తున్నారో వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెబుతున్నారని అయితే ఈ విషయాలు బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి అధికార యంత్రాంగానికి వర్తించదని వారు సంబంధిత అధికారులను ప్రశ్నించారు ఒకపక్క కబ్జాకు గురవుతుంటే చూస్తూ చూడనట్లు వ్యవహరిస్తున్నారని అలా వ్యవహరించడం వలన బద్వేల్ పట్టణంలో విచ్చలవిడిగా కబ్జాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి శివాలయం కుంటను కబ్జాకు గురికాకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి ఫినిషింగ్ ఏర్పాటు



చేయాలని అన్నారు.ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు తెలియజేశారు లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఎస్కే మస్తాన్ షరీఫ్ గొడుగునూరు రాజగోపాల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కుంటకు ఫినిషింగ్ ఏర్పాటు చేస్తాం...

దేవాదాయ శాఖ ఈవో రామలింగేశ్వర రెడ్డి మాట్లాడుతూ శివాలయం కుంటను ఆక్రమించి బేస్ మట్టాలు వేసి నటువంటి విషయాన్ని ఉన్నత అధికారులకు తెలిపి వారిపైన చర్యలు తీసుకుంటామని త్వరలోఫినిషింగ్ ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది అన్నారు.

# గవేశ్వరని ఘన వార్షికోత్సవం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండల పరిధిలోని మొట్నూతన పల్లె గ్రామంలో వెలసియున్న గవేశ్వర స్వామి వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పత్రిక ముఖంగా ప్రతి ఒక్కరికి ఆహ్వానంగా తెలియజేస్తూ కార్తీక మాసం ఈనెల 25వ తారీకు సోమవారం శ్రీ గవేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజామున ఉదయాస్తమానం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణలు తదితర పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా సాంప్రదాయంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ వార్షికోత్సవ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ఆహ్వానితులేనని, పులివెందుల నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేస్తూ, స్వామి వారి కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి ఆశీస్సులు పొంది, ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరుకుంటూ ఆహ్వానం తెలియజేశారు. ఈ ఆలయ అభివృద్ధి భక్తుల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో నడుస్తోందని ఎవరైనా ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించేవారు ఆలయంలో ఆలయ నిర్వాహకులను సంప్రదించాలని తెలియజేశారు.

# డిసెంబర్ 15న చలో కడప భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

## జమియత్ - ఒలమా-ఏ-హింద్ జిల్లా నాయకుడు హమీద్ హుస్సేన్



కమలాపురం, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ పరిరక్షణలో భాగముగా జాతీయ ఐక్యత కోసం డిసెంబర్ 15న జమియత్-ఒలమా-ఏ -హింద్ ఆధర్యంలో జరవతల పెట్టిన చలో కడప భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా నాయకుడు హమీద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మదీనా మసీదులో నిర్వహించిన ముస్లిం సహోదరుల సమావేశంలో ఆయన ఆయన మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణలో భాగముగా జాతీయ ఐక్యత కోసం దేశ ప్రజల సమానత్వం కోసం దేశ సమగ్రత కోసం డిసెంబర్ 15న కడప నగరంలో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు జిల్లా రాష్ట్రం నలుమూలల నుంచి ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో హాజరహై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాలస్తీ నల్లపై జరుగుతున్న దాడులు. యూనిఫారం సివిల్ కోడ్ తదితర పరిమాణాలు జరుగుతున్న నేపథ్యంలో ముస్లిం మత పెద్దలు దేశంలో మూడు భారీ బహిరంగ సభలను నిర్వహించాలని నిర్ణయించారన్నారు. ఇందులో ఇప్పటికే ఢిల్లీలో ఈనెల మూడవ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించారని దాదాపు ఐదు లక్షల మంది ముస్లింలు హాజరయ్యారని గుర్తు చేశారు. 24న బీహార్లో మరో సమావేశం నిర్వహించు నున్నారు. మూడవ సమాసం డిసెంబర్ 15న కడప నగరంలో నిర్వహించు నున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం బీహార్, ఏపీ ఎంపీల మద్దతుతోనే కొనసాగుతుందని గుర్తు చేశారు. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామని ముస్లిం హక్కులను ప్రజాస్వామ్య పద్ధతిలో పరి రక్షించుకోవడానికి పోరాడుదామని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది ముస్లింలు ఉన్నామని, మన సత్తా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలంటే కడపలో జరిగే సమావేశానికి ప్రతి ఇంటి నుంచి ముస్లిం సోదరులు హాజరు కావాలన్నారు. స్వాతంత్ర్యం కోసం నెహ్రూ, గాంధీ ఎలా ప్రస్తుతం పాలస్తీనియన్లు అదేవిధంగా పోరాడుతున్నారన్నారు. తాము కూడా తమ హక్కులను సాధించుకోవడానికి ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలములోని అన్ని మసీదులో ఇమాములు మత పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం మౌనం విడనాడాలి

## -30 శాతం ఐ ఆర్ ప్రకటించాలి : ఎస్‌టియు రాష్ట్ర నాయకులు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం మౌనం వీడి వెంటనే 30శాతం మధ్యంతర భృతి(ఐఆర్)ని ప్రకటించాలని ఎస్టీయు రాష్ట్రఅదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి,రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.శుక్రవారం పోరుమామిళ్ల లోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి, సుబ్రమణ్యంలు మాట్లాడుతూ, 11వ వేతన సవరణ గడువు ముగిసి 15 నెల లు కావస్తున్నా ఇంత వరకు 12వ వేతన సవరణ ఊసేలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఉద్యోగుల గోడు వినే అవకాశం ఇవ్వ కుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని హామీఇచ్చి,అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్నా ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలపై నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు. ఉపా ధ్యాయులు, ఉద్యోగులకు చెల్లించాల్సిన పీఆర్సీ,డిఎ బకాయిలు,జడ్పీపిఎఫ్,ఎపిజిఎల్ఐ లోన్లు మరియు ఫైనల్ పేమెంట్లు,సరెండర్ లీవ్ బిల్లులు అన్నీ కలిపి సుమారు రూ.30 వేలకోట్ల బకాయిలు నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయని, సీపీఎస్ రద్దు హామీ వంటి ప్రధాన అంశాలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. తక్షణమే ఉద్యోగులు ఆర్థిక బకాయిలు చెల్లించి,30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలల యందలి వంట ఏజన్సీలకు చెల్లించే గౌరవవేతనాలు, వంట ఛార్జీలు పెంచి,విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా నాణ్యమైన సన్నరకం బియ్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి ,సీనియర్ నాయకులు బాలరాజు, కస్తూరి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లారెడ్డి,గురయ్య,వెంకటరామయ్య,రాజగోపాల్ రెడ్డి, జి.శ్రీనివాసులు,అబ్దుల్ ఉసేన్, మండలశాఖల ప్రధానబాధ్యులు రవీంద్రబాబు, వెంకటరెడ్డి, ,కార్యవర్గసభ్యులు పిచ్చయ్య,పీర్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా, సైబర్ నేరాలపై అవగాహన

## ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీం భాష



కడప,మేజర్‌న్యూస్, కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో కళాశాల విద్య ఆదేశాల మేరకు ఈరోజు సోషల్ మీడియా , సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఒక్కలుగా స్థానిక మహిళ పోలీస్ స్టేషన్ నుండి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. శాతాంతమ్మ , వన్ స్టాప్ సెంటర్ (సఖి) అడ్వకేట్ జి. ఉమాదేవి గారు, సైకో సోషియల్ కౌన్సిలర్ పి.వి. సునీత విచ్చేసి అమూల్యమైన సలహాలను, సూచనలను విద్యార్థులకు అందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సైబర్ క్రైమ్ వల్ల చాలామంది ఆర్థికపరమైన నష్టాలను పొందుతున్నారని కావున ఇలాంటి నేరాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనవసర అంశాల విషయములో జోక్యం చేసుకోకుండా ముఖ్యంగా సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు చాలా జాగ్రత్తగా వహించాలని తెలియజేశారు. అడ్వకేట్ ఉమా మాట్లాడుతూ సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆక్ట్ 2000 ప్రకారము నేరస్తులకు ఎలాంటి శిక్షలు ఉంటాయి అనే అంశంపై చక్కగా వివరించారు. సెక్షన్ 66, సెక్షన్ 67 ఆ యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేశారు. విద్యార్థు లు బాధ్యతాయుతంగా ప్రవర్తించి తమ జ్ఞానాన్ని మంచి భవిష్యత్తు కోసము ఉపయోగించుకోవాలి తప్ప, ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా ఇతరులను బాధించే విధంగా సోషల్ మీడియా ను ఉపయోగించి అనవసరంగా శిక్షకు గురి కాకూడదు అని చెప్పడం జరిగింది. మహిళా సబ్ ఇన్స్పెక్టర్ శాంతమ్మ మాట్లాడుతూ విద్యార్థులు తాము చేయవలసిన పని చేయకపోయినా నేరముగా పరిగణించబడుతుంది.అదేవిధంగా చేయకూడని పని చేసినపుడు కూడా దానిని నేరము కిందనే పరిగణించబడుతుంది. కావున ప్రతి ఒక్కరూ ఏది మంచి, ఏది చెడు అని తెలుసుకుని ప్రవర్తించాలి. సోషల్ మీడియా ను మంచి కోసము ఉపయోగించాలి కానీ చెడు కోసం, ఇతరులకు హాని కలిగించే ఉపయోగించరాదు.అలా ఉపయోగించినట్లయితే వారికి శిక్షలు చాలా కఠినంగా ఉంటాయని తెలియజేశారు. నేరస్తులను శిక్షించడానికి చట్టం ఎప్పుడు వెనుకాడదని, నేరం చేసిన వారు ఏ స్థాయికి చెందిన వారైనా చట్టం ముందు అందరూ సమానులే అని,చట్టానికి ఎవరూ చుట్టాలు కాదని తెలియజేశారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు నుంచి, ఉపాధ్యాయుల నుంచి నైతిక విలువలు నేర్చుకొని సన్మార్గంలో ప్రయాణించాలని తెలియజేశారు. సునీత మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా సమస్యలకు గురైనప్పుడు ధైర్యంగా వాటిని ఎదుర్కొని నిలబడాలని, నిరుత్సాహంతో ధైర్యంతో ఎటువంటి అఘాయిత్యాలకు పాలు పడకుండా, తమకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు కడప రిమ్స్ సమీపంలో ఉన్నటువంటి వన్ స్టాప్ సెంటర్ (సఖి) నందు సమాచారం అందించినట్లయితే తాము సరైన సూచనలు, సలహాలు అందిచడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ, విద్యకు ప్రాధాన్య చేస్తూ అనవసర విషయాలలో జోక్యం చేసుకోకుండా ఇతరుల నుంచి ఇతరుల యొక్క నేరాల నుంచి బయటపడడానికి స్వీయ రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ ఎం. గురుమోహన్ రెడ్డి, ఇతర అధ్యాపకులు ప్రకాశ్ నారాయణరెడ్డి, భూషణ్ రెడ్డి, రాజమోహన్ రెడ్డి, కృష్ణవేణి, రవి శేఖర్ రెడ్డి, నాగ వేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో ఎన్డీయే కూటమి గెలుపు చారిత్రాత్మకం

## జనసేన పార్టీ సీనియర్ నేత డా॥ దాసరి రవిశంకర్



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని చూసి మహారాష్ట్ర ప్రజలు బిజెపికి అఖండ విజయం సాధించి పెట్టారని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా॥ దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు ఆ రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమికి విజయాన్ని కట్టబెట్టడం హర్షనీయమన్నారు తమ జనసేన పార్టీ అధినేత ఏపి ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించడం వల్ల ప్రజలు ఎన్డీయే కూటమికి తిరుగులేని మెజారిటీ వచ్చిందని చెప్పారు. సుపరి పాలనకు ఆ రాష్ట్ర ఓటర్లు మొగ్గు చూపారని అన్నారు. అక్కడ జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రతి ఎన్డీయే నాయకులు కార్యకర్తలు కష్ట పడ్డారని జార్ఖండ్ కూడా జెఎంఎం కూటమి సాధించిందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి, ఎన్డీయే కూటమి నాయకులకు, కార్యకర్తలకు దాసరి రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు